మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :200 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 19-10-2026 పేజీలు 15 వేల 5/-

నామినేషన్ గడువు పెంచాలని
ఆదేశించలేం

ఇది ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడమే

వైసీపీ అనుబంధ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు



అమరావతి, అక్టోబరు 18 : మీడియా టుడే

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ గడువును అదనంగా ఒకరోజు పెంచేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ వైసీపీ చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి వేసిన అనుబంధ పిటిషన్‌ను తిరస్కరించింది. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు నామినేషన్ దాఖలు గడువు ముగిసిందని, ఒకరోజు గడువు పెంచాలని ఆదేశిస్తే ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నట్లే అవుతుందని పేర్కొంది. కౌంటర్లు దాఖలు చేయాలని ఎస్ఈసీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ప్రధాన అప్పీల్‌పై విచారణను 26కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. జయసూర్య, జస్టిస్ చింతలపూడి పురుషోత్తమ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఆదివారం ఉత్తర్వులు ఇచ్చింది. స్థానిక ఎన్నికల సందర్భంగా సాధారణంగా ఏర్పాటుచేసే నామినేషన్ కేంద్రాలకు అదనంగా ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేసేలా ఎస్ఈసీని ఆదేశించాలని కోరుతూ అప్పిరెడి హైకోర్టును ఆశ్రయించారు. అయితే పిటిషనర్ అభ్యర్థనను సింగిల్ జడ్జి తోసిపుచ్చారు. ఈ విషయంలో జిల్లాఎన్నికల అధికారిని ఆశ్రయించేందుకు అభ్యర్థులకు స్వేచ్ఛనిచ్చారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అప్పిరెడ్డి ధర్మాసనం ముందు అప్పీల్ వేశారు. ఆదివారం ఈ అప్పీల్ విచారణకు రాగా అప్పిరెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. నామినేషన్ దాఖలుకు మరొకరోజు సమయాన్ని పొడిగించేలా ఎస్ఈసీని ఆదేశించాలని కోరారు. ఎస్ఈసీ తరఫున న్యాయవాది ఎన్.అశ్వనీకుమార్ వాదనలు వినిపిస్తూ... పిటిషనర్ అభ్యర్థనను అంగీకరిస్తూ ఉత్తర్వులిస్తే ఎన్నికల షెడ్యూల్ మారిపోతుందన్నారు.

ఓటు చోరీకి మూల్యం
చెల్లించుకోక తప్పదు

మోదీ, షాను కోర్టు ముందు నిలబెడతాం: రాహుల్



మార్గావ్/న్యూఢిల్లీ, అక్టోబరు 18: మీడియా టుడే

ఓటు చోరీకి పాల్పడినందుకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. వారిని న్యాయస్థానం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. గోవాలోని మార్గావ్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'గోయ్ రాఖోన్ యాత్ర'లో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రెండు కిలోమీటర్లు నడిచిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సీఈసీ ఓటు చోరీకి పాల్పడుతుంటే.. మోదీ, షా ఆయనకు అండగా నిలుస్తున్నారనే విషయం దేశమంతటికీ తెలుసునని రాహుల్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. తప్పు చేసిన మోదీ, అమిత్‌షా, జ్ఞానేశ్ కుమార్ తమ నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

హరీశ్ ఆరోపణలు అవాస్తవం
టీజీఎస్ఆర్టీసీ

హైదరాబాద్, అక్టోబరు 18 హైదరాబాద్, అక్టోబరు 18: మీడియా టుడే

మహాలక్ష్మి పథకం అమలు, పండుగ ప్రత్యేక బస్సుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేవని టీజీఎ?సఆర్టీసీ స్పష్టం చేసింది. పండుగల సమయంలో ప్రయాణికుల రద్దీకనుగుణంగా టికెట్ ధరల నియంత్రణ నిర్ణయం ఇప్పుడు తీసుకున్నది కాదని పేర్కొంది. పండుగల వేళ ఆర్టీసీ అధికారులు టికెట్ల ధరలు పెంచుతున్నారని, ప్రత్యేక బస్సులు రద్దు చేస్తున్నారని సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎ?సఎల్పీ ఉప నేత టి.హరీశ్‌రావు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఆదివారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 2003 నుంచి ఆర్టీసీ టికెట్ ధరల నియంత్రణ నిర్ణయం అమల్లో ఉందని పేర్కొంది. సంస్థపై అదనపు భారం పడకుండా నిబంధనలకు లోబడే నిర్ణయాలు తీసుకుంటున్నామని వివరించింది. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోందని స్పష్టం చేసింది. ఈ పథకం అమలులో ఆడబడుచులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది.

ఘనంగా సద్దుల
బతుకమ్మ సంబురాలు

ట్యాంక్‌బండ్‌పై 700 మంది కళాకారుల ప్రదర్శనల నడుమ హోరెత్తిన ఉత్సవం

బతుకమ్మ ఆడిన గవర్నర్ సతీమణి జానకి, మంత్రి సీతక్క, సినీనటులు రష్మిక, విజయ్

బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనాలని పెళ్లప్పుడే ర ష్మికకు చెప్పా.. తీసుకొచ్చా: విజయ్

నేను తెలంగాణ కోడలిని.. అందుకే బతుకమ్మ ఆడేందుకు వచ్చా: రష్మిక

కులమతాలకు అతీతంగా ప్రజలను ఒకచోటకు చేర్చే పండుగ: మంత్రి జూపల్లి

హైదరాబాద్, అక్టోబరు 18: మీడియా టుడే

సూర్యుడు పడమట వాలుతుండగా ఆ నారింజ రంగుతో కూడిన చల్లని హాయి అయిన మలిసంధ్యకు మరింత అందాన్ని తెచ్చేలా.. తీరొక్క రంగులతో బతుకమ్మలు ఇళ్లలోంచి వీధుల్లోకొచ్చి ఓ చోట చక్కగా అలికి పరిచిన ముగ్గులపై కొలువుతీరాయి. వాటి చుట్టూ పట్టు పరికిణీలు, పట్టు చీరల్లో నగల ధగధగలు, గాజుల గలగలతో యువతులు, మహిళలు చేరి ఆడిపాడారు. ఉయ్యాలో ఉయ్యాల అంటూ వారు అందుకున్న పాటలకు, కోలాటాల సందడికి, డీజేల మోతకు వీధులు హోరెత్తిపోయాయి. చీకట్లు కమ్ముకుంటుండగా మహిళలంతా బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేసి.. ఒడ్డున కూర్చుని సద్దులు తిని.. పాటలు పాడుకుంటూ ఇళ్లకు కదిలారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా పల్లె, పట్నం అన్న తేడా లేకుండా ఇలా సంప్రదాయరీతిలో సద్దుల బతుకమ్మ సంబురాలు కన్నుల పండుగగా జరిగాయి! ప్రభుత్వ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై పెద్ద బతుకమ్మ వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. విద్యుద్దీపాల అలంకరణల నడుమ పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యకారులు సహా 700 మంది కళాకారుల ప్రదర్శనలు, హుస్సేన్ సాగర్ అలలపై లేజర్ షో, తారాజువ్వలు దూసుకెళ్లడాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వేడుకలకు గవర్నర్ శివప్రసాద్ శుక్లా, ఆయన సతీమణి జానకీ శుక్లా, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి, మరోమంత్రి సీతక్క, ప్రముఖ సినీనటులు, కొత్త దంపతులు అయిన విజయ దేవరకొండ, రష్మిక, సినీ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ తదితరులు వేడుకకు హాజరయ్యారు. ఎల్‌నినో కారణంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలను ప్రజలు, రైతులు తప్పకుండా పాటించాలని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రంగురంగుల పూలను ఒకచోటకు చేర్చి.. ఆ పూలతోనే అమ్మవారిని కొలిచే గొప్ప పండుగ.. కుల, మతాలకు అతీతంగా



ప్రజలందరినీ ఒక చోటకు చేర్చి ఐకమత్యంగా ఉండాలనే సందేశాన్నిచ్చే వేడుక బతుకమ్మ అని జూపల్లి పేర్కొన్నారు. చెరువులు, చేలను పరిరక్షించుకోవాలనే సందేశాన్నిచ్చే పండుగ బతుకమ్మ అని సీతక్క అన్నారు. బతుకమ్మ ఆడటం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని, ఆ రకంగా ఇది ఆరోగ్యాన్ని పరిరక్షించే పండుగ అని వివరించారు. అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడారు. తనకు తెలంగాణ పండుగలు అంటే ఎంతో ఇష్టం అని.. అందులోనూ బోనాలు, బతుకమ్మ పండుగలంటే మరీ ఇష్టం అని చెప్పారు. ఫిబ్రవరిలో తమకు వివాహం జరిగిందని, తెలంగాణ పండుగల్లో ఒకటైన పెద్ద బతుకమ్మ పండగ ఎక్కడ జరిగితే అక్కడ బతుకమ్మ ఆడాలని రష్మికకు అప్పట్లోనే తాను చెప్పానని వెల్లడించారు. ఆ ప్రకారంగానే రష్మికను ట్యాంక్‌బండ్‌పై వేడుకల్లో బతుకమ్మను ఆడించేందుకు తీసుకొచ్చానని చెప్పారు. అనంతరం రష్మిక మాట్లాడారు. తాను తెలంగాణ కోడలినని, ఆ రకంగా రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాల్లో పాలు పంచుకోవడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. పెళ్లయ్యాక.. తెలంగాణలో జరిగే అతిపెద్ద బతుకమ్మ పండగలో పాల్గొని బతుకమ్మ ఆడాలని విజయ్ తనకు చెప్పారని అందుకే ఈ బతుకమ్మ ఉత్సవాలకు తాను హాజరయ్యానని చెప్పారు. అప్పట్లో తనను అంతా మేడం అని పిలిచేవారని, తెలంగాణ కోడలినయ్యాక అంతా వదినా అని పిలుస్తున్నారని.. తన పట్ల ఈ అభిమానం ఎప్పటికీ ఇలానే ఉండాలని పేర్కొన్నారు. గవర్నర్ సతీమణి జానకీ శుక్లా, మంత్రి సీతక్క, రష్మిక బతుకమ్మ ఆడారు. హనుమకొండలో పద్మాక్షి ఆలయం వద్ద జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో వేలసంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

భార్యకు ఫ్రీ.. భర్తకు డబుల్ చార్జీ!

పండుగలొస్తే ప్రజల నడ్డి విరుస్తున్న ఆర్టీసీ

జర్మనీలో కొలువులంటూ ప్రభుత్వం మోసం: హరీశ్

హైదరాబాద్, అక్టోబరు 18: మీడియా టుడే

ఆర్టీసీ బస్సుల్లో భార్యకు ఉచిత ప్రయాణమని చెప్పి.. భర్తకు డబుల్ చార్జీ వసూలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేత తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. రద్దీ ముసుగులో పండగ పూట కాంగ్రెస్ సర్కార్ ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. 'మహిళలకు రాయితీ ఇచ్చినట్టా? లేక ఆ భారాన్ని తిరిగి అదే కుటుంబంపై మోపినట్టా? ఇదేనా ప్రజాపాలన?' అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. హైదరాబాద్ జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు రూ.230 ఉండే టికెట్‌ను ఏకంగా రూ.400కు పెంచారన్నారు. మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ ఎంజీబీఎ?సకు మొన్నటి వరకు రూ.220 ఉండగా ఇప్పుడు రూ.290 పైగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆ టికెట్లను ఎక్స్‌లో పోస్టు చేశారు. పండుగలకు సొంతూళ్లకు వెళ్లాలంటేనే పేద, మధ్యతరగతి ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను రేవంత్ సర్కార్ నిండా ముంచిందని హరీశ్ విమర్శించారు. జర్మనీలో కొలువులంటూ ప్రభుత్వరంగ సంస్థ టామ్‌కామ్ ద్వారా 15 జిల్లాల్లోని 75 మంది నిరుద్యోగుల నుంచి వీసాలు, పరీక్షల పేరిట ఒక్కొక్కరి నుంచి రూ.4.50 లక్షల చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. వారికి




ఉద్యోగాలు ఇప్పించకుండా రెండేళ్లుగా మోసం చేస్తున్నారని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఏదైనా సమస్య వస్తే 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్నో కోర్టుకు వెళ్లాలని బలవంతంగా సంతకాలు పెట్టించుకున్నారని ఆరోపించారు. విదేశీ కొలువుల వ్యవహారంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని, బాధితులకు నష్టపరిహారం, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేడు ఫ్యూచర్ సిటీకి సీఎం రేవంత్

పోలీస్ కమిషనరేట్ ప్రారంభోత్సవం..

ఎన్ఐయుఎం క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన

హైదరాబాద్, అక్టోబరు 18: మీడియా టుడే



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ఫ్యూచర్ సిటీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయాన్ని ప్రారంభి స్తారు. ఆ తరువాత యాచారం మండలం మంగలితండా వద్ద నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయుఎం) క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని సందర్శిస్తారు. ఆ ప్రాంగణంలోనే నిర్వహిం చబోయే ఇన్వెస్ట్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి ఫ్యూచర్‌సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకుని పనులపై సమీక్షించనున్నారు.

భక్తులపైకి దూసుకెళ్లిన లారీ..
15 మంది దుర్మరణం


మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఘోర ప్రమాదం

నవరాత్రుల వేళ శీతలామాత ఆలయం వద్ద విషాదం

28 మందికి తీవ్ర గాయాలు.. విచారణకు ఆదేశించిన సీఎం

పోలీసు ఉన్నతాధికారిపై వేటు.. మరో 8 మంది సస్పెన్షన్

మృతుల కుటుంబాలకు 4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా



గ్వాలియర్/భోపాల్, అక్టోబరు 18:

నవరాత్రుల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వెళ్తున్న భక్తుల పాలిట ఓ లారీ మృత్యు శకటమైంది. ఆలయానికి వెళ్తున్న భక్తులపైకి దూసుకెళ్లడంతో 15 మంది దుర్మరణం చెందారు. ఇద్దరు పోలీసులు సహా 28 మందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘోర ప్రమాదం మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో శీతలామాత ఆలయం వద్ద చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రమాదం జరిగింది. గ్వాలియర్ నగరానికి 20 కి.మీ. దూరంలో శీతలామాత ఆలయం ఉంది. నవరాత్రుల సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో చినోర్ రోడ్డు వైపు నుంచి ధాన్యం లోడుతో వస్తున్న (పంజాబ్ రిజిస్ట్రేషన్) లారీ దిగువకు వెళ్తూ ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న భక్తుల పైనుంచి దూసుకెళ్లింది. రహదారి పక్కన ఉన్న తాత్కాలిక దుకాణాలనూ ఢీకొట్టి, చివరకు ఆలయ ప్రవేశద్వారాన్ని బలంగా తాకింది. ఈ ధాటికి ఆలయ ప్రహరీ గోడలో కొంత కూలినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్ట్యా ఆలయానికి వెళ్లే మార్గంలో భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. అయినప్పటికీ లారీ ఆ మార్గంలోకి ఎలా వచ్చిందన్నది ప్రశ్నార్థకంగా మారింది. పోలీసు బారికేడ్లను దాటి వాహనం ముందుకు వెళ్లినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాద సమయంలో విధుల్లో ఉన్న ఇద్దరు పోలీసు సిబ్బంది కూడా గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రుల రోదనలతో ఆస్పత్రుల వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. ట్రక్కు యజమాని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కాగా, డ్రైవర్ గూగుల్ మ్యాప్ చూసి నిషేధిత మార్గంలోకి వచ్చి ఉంటాడని అధికారులు భావిస్తున్నారు. ఆ క్రమంలోనే బ్రేకుల ఫెయిలై భక్తులపైకి లారీ దూసుకెళ్లి ఉంటుందని అనుమానిస్తున్నారు. ప్రమాదంపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లు ఆరోపణలు రావడంతో గ్వాలియర్ సిటీ ఎస్పీని పదవి నుంచి తొలగించాలని ఆదేశించారు. మరో ఎనిమిది మంది పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేశారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, నిషేధిత మార్గంలోకి లారీ ప్రవేశించడంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఘటనపై విచారం వ్యక్తం చేశారు.

పోలీసులమని నమ్మించి వ్యాపారి వద్ద రూ. 1.3 కోట్లు వసూలు చేసిన ముఠా



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 18:
హైదరాబాద్‌లో పోలీసులమని చెప్పుకుంటూ ఒక ముఠా 53 ఏళ్ల ఆభరణాల వ్యాపారిని అపహరించింది. అతని కుటుంబ సభ్యుల నుంచి రూ. 15 కోట్లు డిమాండ్ చేసి, చివరకు రూ. 1.3 కోట్లు వసూలు చేసుకున్న తర్వాత అతడిని విడుదల చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు.చిక్కడపల్లి పోలీసులు, సికింద్రాబాద్ జోన్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్‌తో కలిసి ఈ కేసులో 10 మందిని అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 1.07 కోట్ల నగదు, 118.26 గ్రాముల బంగారు ఆభరణాలు, ఐదు వాహనాలు మరియు తొమ్మిది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బాధితుడు కె. శ్రీనివాసరావు అక్టోబర్ 5న రామంతపూర్‌లోని తన జ్యువెలరీ షాపునకు వెళ్తుండగా అదృశ్యమయ్యారు. ఆయన బావ ఫిర్యాదు చేయడంతో, చిక్కడఎ ల్లి పోలీసులు 'వ్యక్తి అదృశ్యం' (ఎఐంఅఅస్త్ర జూవతీంశీఅ) కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా, గోల్నాక ఫ్లైఓవర్ సమీపంలో దుండగులు తనను అపహరించారని, కళ్లకు గంతలు కట్టి ఒక రహస్య ప్రదేశానికి తీసుకెళ్లారని శ్రీనివా సరావు పోలీసులకు చెప్పారు. అక్కడ ఆయనను బంధించి, కుటుంబ సభ్యుల నుంచి డబ్బు డిమాండ్ చేశారని తెలిపారు.

ఆస్తి వివాదమే కిడ్నాప్‌కు కారణం

పోలీసుల కథనం ప్రకారం, బోడుప్పల్‌లోని హేమానగర్‌లో ఉన్న ఒక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుకు సంబంధించిన వివాదమే ఈ కిడ్నాప్‌కు దారితీసింది. ఈ వ్యవహారంలో శ్రీనివాసరావుపై కక్ష పెంచుకున్న ప్రధాన నిందితుడు దుమావత్ శ్రీకాంత్, గుంజపోగు సురేష్ (అలియాస్ సూర్య/సూరి) మరియు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆగస్టు నెలలోనే ఈ కిడ్నాప్‌కు పథకం రచించినట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ ముఠా, పట్టుబడకుండా తప్పించుకునేందుకు నకిలీ నంబర్ ప్లేట్లు అమర్చిన వాహనాలను ఉపయోగించిందని, పదేపదే వాహనాలను మార్చిందని ఆరోపణలు ఉన్నాయి. ఆస్తి వివాదంపై రావుపై ఒత్తిడి తెచ్చేందుకు, అతని కుటుంబం నుంచి డబ్బులు వసూలు చేసేందుకు నిందితులు ఈ కిడ్నాప్‌ను ఉపయోగించుకోవాలని భావించినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.పరారీలో ఉన్న నిందితులు, మిగిలిన డబ్బు కోసం పోలీసులు గాలిస్తున్నారు.స్వాధీనం చేసుకున్న వాహనాల్లో మహీంద్రా బొలెరో, మారుతి సుజుకి ఎర్టిగా, కియా సెల్టోస్, రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నాయి.మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని ఎల్.బి. నగర్, మేడిపల్లి, సరూర్‌నగర్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్లలో నమోదైన 16 మోసాల కేసులతో శ్రీకాంత్‌కు సంబం ధం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఆస్తి సంబంధిత నేరాలు, దొంగతనం, దోపిడీ, బెదిరింపులు, డబ్బు కోసం కిడ్నాప్‌లకు సంబంధించిన కేసులతో సురేష్‌కు సంబంధం ఉంది. మరో నిందితుడు, బండారి సామ్సన్ అలియాస్ లక్కీకి, ఇళ్లలోకి చొరబడటం, దొంగతనంతో సహా ఐదు ఆస్తి సంబంధిత నేరాలతో సంబంధం ఉంది.శ్రీనివాస్ రెడ్డితో సహా ఇద్దరు అనుమానితులు పరారీలో ఉన్నారు. మిగిలిన డబ్బు కోసం పోలీ సులు గాలిస్తున్నారు. డిసిపి రక్షిత కృష్ణమూర్తి, డిసిపి టాస్క్ ఫోర్స్ వైభవ్ గైక్వాడ్, పర్యవేక్షణలో ఆపరేషన్ నిర్వహించబడింది.

అమీర్‌పేటలో విద్యుత్ సరఫరా అంతరాయాలు.. ఎండిపోతున్న పంట పొలాలు!

విద్యుత్ సమస్యను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన రైతులు



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 18 న్యూస్:
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని అమీర్‌పేట గ్రామంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సక్రమంగా అందకపోవడంతో పంట పొలాలకు సకాలంలో నీరు అందించలేకపోతున్నామని, దీంతో పచ్చని పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతోందని, విద్యుత్ సరఫరా అంతరాయాల కారణంగా పంటల దిగుబడిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించి వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో అమీర్‌పేట గ్రామ రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులను రైతులు ఆమెకు వివరించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు విద్యుత్ సరఫరా ఎంతో కీలకమని, అంతరాయాల వల్ల పంటలు దెబ్బతింటే రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి, సరఫరాలో అంతరాయాలను తొలగించి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నందిహిల్స్ అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో దుర్గమ్మవారిని దర్శించుకున్న

టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

ప్రశాంతి హిల్స్ డివిజన్‌లోని నందిహిల్స్ ఆలయంలో ప్రత్యేక పూజలు.. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమిటీ సభ్యులు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 18 న్యూస్ :
మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్--58, నందిహిల్స్‌లో ఉన్న అరుణాచలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మవారిని టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన అమ్మవారి సన్నిధికి చేరుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించాయి. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ వ్యవస్థాపక చైర్మన్ విజయ్ కుమార్, కమిటీ సభ్యులు, స్థానిక కాంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, తిరుపతి రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట సత్యనారాయణ, రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ సామిడి, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు వరి కుప్పల శివ, వంశీ, చెర్రీతో పాటు కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

కీసర పోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై ఏసీబీ కేసు..2.28 కోట్ల అక్రమాస్తుల గుర్తింపు

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 18:
మేడ్చల్-మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న అర్కపల్లి ఆంజనేయులుపై, ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఆయన వద్ద సుమారు ?2.28 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు గుర్తించింది. విధుల్లో ఉన్న సమయంలో అవినీతి మార్గాల ద్వారా, అక్రమ పద్ధతుల్లో ఆంజనేయులు తన ఆదాయ వనరులకు మించిన ఆస్తులను కూడగట్టుకున్నారని పేర్కొంటూ, ఏసీబీ అధికారులు అక్టోబర్ 17, 2026న ఈ కేసును నమోదు చేశారు. 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988' 2018లో సవరించబడిన చట్టం)లోని సెక్షన్ 13-1(ఎ)మరియు సెక్షన్ 13(2)కింద ఈ కేసు నమోదు చేయబడింది.లి గుర్తించిన ఆస్తుల్లో స్థలాలు, నగదు మరియు బంగారం ఉన్నాయి.ఆంజనేయులుకు చెందిన నివాసం, కార్యాలయం మరియు ఆయన బంధువులు, సన్నిహితులు, బినామీలకు చెందిన మరో నాలుగు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

గుర్తించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి:
(1): లింగోజిగూడ (సరూర్‌నగర్)లో పాత ఇళ్లు ఉన్న రెండు ప్లాట్లు: ఒక్కొక్కటి 150 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఈ రెండు ప్లాట్ల విలువ 30 లక్షలు.
(2): మన్సూరాబాద్‌లోని ఇల్లు: ఎల్బీ నగర్‌లోని 'సీఆర్ ఎన్‌క్లేవ్' లో 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న పాత ఇల్లు; దీని విలువ 40 లక్షలు.
(3): నిర్మాణంలో ఉన్న ఇల్లు: పేరురు గ్రామంలో 180 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఇల్లు; దీని విలువ 50 లక్షలు.
(4): వ్యవసాయ భూమి: మిర్యాలగూడలోని హాలియాలో రెండు ఎకరాల భూమి, దీని విలువ 80 లక్షలు. మరికొంత విచారణలో, అంజనేయులు అదే ప్రాంతంలో మరికొంత వ్యవసాయ భూమిని కూడా కొనుగోలు చేసినట్లు తేలింది.
(5): నగదు: ?7 లక్షలు.
(6): బంగారు ఆభరణాలు: 60 తులాల బంగారం, దీని విలువ సుమారు 5 లక్షలు.
(7): కారు: మారుతి విటారా బ్రెజ్జా ణఅం దీూఎ×, దీని విలువ సుమారు 6.5 లక్షలు.
(8): గృహోపకరణాలు మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు: వీటి విలువ 10 లక్షలు.
ఈ ఆస్తుల మార్కెట్ విలువ, అధికారికంగా అంచనా వేసిన దానికంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ (ఏజెడీ) పేర్కొంది. ఆస్తుల ధృవీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపింది. గతంలో లంచం కేసులో అరెస్టయిన ఇన్‌స్పెక్టర్ ఏసీబీ కథనం ప్రకారం, కీసర పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలో, అంజనేయులు ఒక అధికారిక పని కోసం ?8 లక్షల లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో, సబ్-ఇన్‌స్పెక్టర్ డి. జ్ఞానేందర్ రెడ్డి ద్వారా ?5 లక్షలు తీసుకుంటుండగా, సెప్టెంబర్ 16, 2026న ఆయన పట్టుబడ్డారు.సెప్టెంబర్ 17న అంజనేయులును అరెస్టు చేసి, ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ప్రస్తుతం ఆయన చంచల్‌గూడ సెంట్రల్ జైలులో ఉన్నారు; త్వరలో 'ప్రిజనర్ ట్రాన్సిట్ వారెంట్' (ూ వారెంట్) ద్వారా ఆయనను మళ్లీ కోర్టులో హాజరుపరచనున్నారు.అక్రమ ఆస్తుల ఆర్జనకు సంబంధించిన ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ తెలిపింది.ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, ప్రజలు తమ టోల్-ఫ్రీ నంబర్ 1064 ద్వారా లేదా అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ సూచించింది. ఫిర్యాదు చేసే వ్యక్తుల వివరాలు మరియు గుర్తింపును గోప్యంగా ఉంచుతామని పేర్కొంది.

గోవిందరావుపేట మండలం ఫుడ్ ఫారం గ్రామంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



మీడియా టుడే, గోవిందరావుపేట:
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం ఫుడ్ ఫారం గ్రామంలో మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.

పూలతో పేర్చిన బతుకమ్మలు.. కనువిందు చేసిన రంగులు

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. ఒక్కో పువ్వును జాగ్రత్తగా అమర్చి, వివిధ రంగులతో ఆకర్షణీయంగా బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం వాటిని ఒకచోట చేర్చి పూజలు నిర్వహిస్తూ సంప్రదాయ బతుకమ్మ పాటలను ఆలపించారు. మహిళల కోలాటాలు, ఆటపాటలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించడమే కాకుండా కుటుంబాలు, గ్రామాల మధ్య ఐక్యతను చాటిచెబుతుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి తెలియజేస్తోంది. ఫుడ్ ఫారం గ్రామంలో మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ పండుగ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటూ బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల సంప్రదాయ వస్త్రధారణ, బతుకమ్మ పాటలు గ్రామంలో పండుగ శోభను మరింత పెంచాయి.

మహిళల ఐక్యతకు నిదర్శనం

బతుకమ్మ వేడుకలు మహిళల ఐక్యతకు, పరస్పర ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలుస్తాయి. రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యే మహిళలు పండుగ సందర్భంగా ఒకచోట చేరి తమ సంతోషాలను పంచుకుంటారు. సంప్రదాయ పాటలను ఆలపిస్తూ, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటారు. ఈ విధంగా పండుగ మహిళల మధ్య స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

భావితరాలకు సంప్రదాయాలను అందించాలి

ప్రస్తుత ఆధునిక కాలంలోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేస్తూ, సంప్రదాయ పాటలు, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చడం ద్వారా ప్రకృతిపై ప్రేమను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను కూడా ఈ పండుగ చాటిచెబుతుంది. ఫుడ్ ఫారం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి చాటిచెప్పాయి. మహిళల ఆటపాటలు, పూల బతుకమ్మల అందాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకుంటూ మన సంస్కృతిని కాపాడుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

కొంగరగ్రామంలో100%చందాపురంలో 50%పూర్తయినభూ సర్వే

నేలకొండపల్లి అక్టోబర్ 18 మీడియా టుడే ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన భూ సర్వే కార్యక్రమం. పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల పరిధిలో ని కొంగర గ్రామంలో దాదాపు665 ఎకరాల్లో భూ రీసర్వే పూర్తయింది. అదే మాదిరిగా చందాపురం రెవెన్యూ పరిధిలో దాదాపు 50% సర్వే పూర్తయింది. సర్వే కి సంబంధించిన సిబ్బంది ఎండను సహితం లెక్కచేయకుండా సర్వేను త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. త్వరలో భూదార్ పట్టాల పంభూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా పాలేరు నియోజకవర్గంలో సమగ్ర భూ రీసర్వేకు ప్రభుత్వంశ్రీకారం చుట్టింది. రైతులకు భూ హక్కులపై స్పష్టత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలుతెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రీసర్వేలో భాగంగా నేలకొండపల్లి మండల పరిధిలోనికొంగర గ్రామంలో దాదాపు 665 ఎకరాల భూమిలో వందశాతం రీసర్వే పూర్తి చేశారు.రీసర్వే ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో త్వరలోనేఅర్హులైన భూయజమానులకు భూదార్ పట్టాల పంపిణీ చేపట్టేందుకు ప్రభుత్వంచర్యలుచే పట్టనుంది.రైతులకు ఈ సర్వే వలన భరోసా.భూమికి భూదార్!భూముల హద్దుల విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం,భూ యాజమాన్య హక్కులపై స్పష్టత కల్పించడం సమగ్ర భూ రీసర్వే ప్రధాన ఉద్దేశం.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను సర్వే చేసి,ప్రతి భూకమతానికి స్పష్టమైన హద్దులు నిర్ణయించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుంది భూ రీసర్వేతో ప్రయోజనాలు భూముల హద్దులపై స్పష్టత భూ యాజమాన్య వివరాల నిర్ధారణకు అవకాశంభూ వివాదాల పరిష్కారానికి మార్గంభూముల క్రయవిక్రయాల్లో స్పష్టతకు దోహదంభూ రికార్డుల అవకాశంకొంగర గ్రామంలో చేపట్టిన రీసర్వే మాదిరిగానే రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూ రీసర్వేను దశలవారీగా పూర్తి చేసి రైతులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసిన కొలన్ శంకర్ రెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 18 న్యూస్ :



బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ శ్రీ కొలన్ శంకర్ రెడ్డి గారు కరీంనగర్‌లో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గౌరవనీయ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, నవరాత్రి ఉత్సవాల ప్రాముఖ్య తను స్మరించుకున్నారు. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత శక్తి, ధైర్యం, అంకితభావంతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కొలన్ శంకర్ రెడ్డి ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థిస్తూ భక్తి శ్రద్ధలతో నవరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 18 న్యూస్ :



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం గ్రామంలోని ప్రాచీన ప్రసిద్ధి చెందిన శివగంగ రాజరాజేశ్వరి ఆలయాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరమేశ్వరుడికి ప్రత్యేక అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించారు. శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 18 న్యూస్ :
శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలోని ప్రసిద్ధ ఇంద్రకీలాద్రి క్షేత్రంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తుల ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, అమ్మవారి దర్శనం తనకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రౌత్ కళ్యాణ్‌కు బీజేపీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియామకం ..నాయకుల అభినందనలు

నడిగూడెం, అక్టోబర్ 18, మీడియా టుడే:



నడిగూడెం: భారతీయ జనతా పార్టీ జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రౌత్ కళ్యాణ్ నియమితులైన సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవిత రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి రౌత్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి, యువతను రాజకీయాల్లో చైతన్యవంతులను చేయడానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతను సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈ బాధ్యత తనకు అప్పగించడంలో సహకరించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి గారు, నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్ కు రౌత్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో యువ మోర్చా మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.

శ్రీ షిరిడి సాయి సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం , అక్టోబర్ 18. మీడియా టుడే:



శ్రీ షిరిడి సాయి సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నికఆదివారం నడిగూడెం సాయిబాబా మందిరంలో నిర్వహించారు. రేపాల పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన అధ్యక్షుడుగా పందిరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనంతల కృష్ణయ్య, ఆర్థిక కార్యదర్శిగా బీ మహేష్, ఉపాధ్యక్షులుగా ఎస్ ఎన్ మూర్తి బోనగిరి ఉపేందర్ , సహాయ కార్యదర్శిలుగా అనంతుల మహేష్ ,దివ్వెల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా వందన దయాకర్, వందనపు సూర్యప్రకాశరావు, బెల్లంకొండ సత్యనారాయణ, వందనపు కృష్ణమూర్తి , మండవ వెంకటేశ్వరరావు ,నాగవరపు రాము, చారాల విజయ, వి మురళీ మోహన శర్మ, కొప్పుల శేఖర్ రెడ్డి, చాపల శ్రీహరి రాజు, మండవ బిక్షం, నకిరేకంటి కిషోర్, గౌరవ సలహాదారులుగా రేపాల పురుషోత్తం ,ఎం వి రమణ రావు ,చిల్లంచర్ల సత్యనారాయణ ,లావురి బాలాజీ నాయక్ ,వందనపు చంద్రమోహన్లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

పోతిరెడ్డిపల్లిలో వైభవంగా శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, అక్టోబర్ 18.

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో కౌన్సిలర్ పొన్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన శ్రీ దుర్గాభవాని శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి, విఠల్, చిక్కుల మల్లేశం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పై పడిన గుంతలు పూడ్చిన గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ 18



యాదాద్రి భువనగిరి వలిగొండ మండల పరిధిలో నాతాళ్ళగూడెం గ్రామంలో రోడ్డు పైన ఉన్న గుంతలను సర్పంచ్ మోటె జంగమ్మ లింగస్వామి ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు కలిసి పూడ్చడం జరిగినది. నాతాళ్ళగూడెం గ్రామం స్టేజి వద్ద నుండి ఊరిలోకి వెళ్లే రోడ్డుపైన, వివిధ చోట్ల గుంతలు, అడ్డంగా తీసిన గాతల వలన దసరా పండుగ వేళ గ్రామంలోకి వెళ్లే వారికి వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని మంచి ఆలోచనతో సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులందరూ కలిసి సుమారు రాత్రి 11 గంటలకు, సిమెంటు, కంకర ఇసుక, తో కలిపి గుంతలు, గాతలు పూడ్చడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాళ్లే హేమలత పరమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్కు నర్సింహా, వార్డు మెంబర్లు ఉద్దగిరి పార్వతమ్మ శంకరయ్య, నారి లింగస్వామి, కునపూరి వర్షిణి లింగస్వామి, సిబ్బంది గంగాపురం సురేందర్, గ్రామ పెద్దలు మోటె వీరస్వామి, పొట్టోళ్ళ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార ఆవిష్కరణ, సుస్థిర సమాజంపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 18 :



హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ కు చెందిన సెంటర్ ఫర్ బిజినెస్ గ్రోత్ (సీబీజీ), రెండవ అంతర్జాతీయ వ్యాపార ఆవిష్కరణ, సుస్థిర సమాజం సదస్సు (బీఐఎస్ఎస్-2026)ను డిసెంబర్ 10-11, 2026 తేదీలలో నిర్వహించనుంది.'మానవ-యంత్ర అనుసంధానం ద్వారా వ్యాపార శ్రేష్ఠత: మానవ అంతర్దృష్టి, యంత్ర మేధస్సు' అనే ఇతివృత్తంతో జరగనున్న ఈ సదస్సు, వ్యాపారంలో మానవ మేధస్సు, కృత్రిమ మేధస్సు మధ్య అభివృద్ధి చెందుతున్న సంబంధాన్ని అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, వర్ధమాన పండితులను ఒకచోట చేర్చనుంది. అమెరికాలోని నార్త్ కరోలినాలో ఉన్న ఎలోన్ విశ్వవిద్యాలయంలోని మార్తా అండ్ స్పెన్సర్ లవ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, మేనేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ప్రొఫెసర్ హయా అజ్జన్ తో పాటు అమెరికాలోని పెన్ స్టేట్ హారిస్ బర్గ్, స్కూల్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ సప్లై చెయిన్ మేనేజ్ మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అంగప్ప గుణశేఖరన్ కీలకోపన్యాసాలు చేయనున్నారు. బీఐఎస్ఎస్-2026. అత్యాధునిక పరిశోధన లను ప్రదర్శించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, వివిధ రంగాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు స్వీకరణకు సంబంధించిన పరివర్తనాత్మక విధానాలను పరిశీలించడానికి ఒక ప్రపంచ వేదికను అందిస్తుంది. సంస్థలు బలమైన మానవ-కేంద్రీకృత దృక్పథాన్ని కొనసాగిస్తూనే, ఆవిష్కరణ, ఉత్పాదకత, సుస్థిరత, సమ్మిళితత్వం, దీర్ఘకాలిక వ్యాపార వృద్ధిని సాధించడానికి కృత్రిమ మేధస్సును ఎలా ఉపయోగించుకోవచ్చు అనే అంశంపై చర్చలు కేంద్రీకృతమవుతాయి. ఈ సదస్సులో కీలకోపన్యాసాలు, పరిశోధనా పత్రాల సమర్పణలు, పోస్టర్ ప్రదర్శనలు, ప్యానెల్ చర్చలు, అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక వర్ధమాన పండితుల వేదిక ఉంటాయి. ఏఐ వ్యాపార పరివర్తన, సుస్థిరత, సమ్మిళిత అభివృద్ధికి సంబంధించిన భావనాత్మక పత్రాలు, అనుభావిక అధ్యయనాలు, కేస్ విశ్లేషణలు, అంతర్-విషయ పరిశోధనలను సమర్పించడానికి ఒక ప్రత్యేక వేదిక యూజీ, పీజీ విద్యార్థులకు అవకాశాన్ని అందిస్తుంది. ఎంపిక చేసిన అధిక-నాణ్యత పత్రాలు, సంబంధిత జర్నల్స్ పీర్-రివ్యూ, సంపాదకీయ నిర్ణయాలకు లోబడి ఐజేబీఎం, ఐజేబీఎంబీ వంటి అనుబంధ స్కోపస్-ఇండెక్స్ జర్నల్స్ కు ప్రచురణకోసం పంపడానికి పరిగణనలోకి తీసుకోవచ్చు. ఈ సదస్సులో సమర్పించిన అత్యుత్తమ పత్రాలు ఉత్తమ పత్ర పురస్కారాల కోసం కూడా పరిగణించ బడతాయి. ఈ సదస్సును డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ ఆర్. వీరబాబు నిర్వహిస్తున్నారు. ఇతర సమాచారం కోసం డాక్టర్ అజయ్ కుమార్ 88266 99667 లేదా డాక్టర్ ఆర్. వీరబాబు 99665 78892లను సంప్రదించాలని, లేదా ఎఄం 2026ఏస్త్రఖుఎ.ఆఅ కు ఈమెయిల్ చేయాలని సూచించారు.

జమలాపురంలో దుర్గాదేవిగా అమ్మవారు

మీడియా టుడే ఏర్రుపాలెం:



తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవములు అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుచున్నవి. ఉత్సవంలో భాగంగా ఉదయం 5-00 గంటల నుండి నిత్య పూజకార్యక్రమాలు అమ్మవారు దుర్గాష్టమి సందర్భంగా ఆదివారం దుర్గాదేవి గా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు . వేదపండితులు, ప్రధాన అర్చకులు ఉదయం 10 గంటల నుండి సామూహిక చండీ హోమం నిర్వహించారు. భక్తులకు అన్నపూర్ణ సత్రంలో సుమారు 500 మంది భక్తులకు అన్న ప్రసాదం చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

రాష్ట్రంలో రూ. 2,500 కోట్లతో ఆలయాల అభివృద్ధి, గోదావరి పుష్కరాల పరివాహక ప్రాంతాల భక్తి క్షేత్రాలకు రూ. 2,000 కోట్లు

భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రూ. 276 కోట్లు, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి రూ. 354 కోట్లు మంజూరు

రూ. 90 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం

రూ. 44 కోట్లతో ఎన్కూర్ నుండి నాచారం వరకు అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న రోడ్డు అభివృద్ధికి భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం. ఆర్థిక, విద్యుత్, ప్రణాళికా శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం డిప్యూటీ సీఎం, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి ఏన్కూరు నుండి నాచారం వరకు బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఆపదమొక్కులవాడు, అడిగిన కోరికలు తీర్చే అద్భుత వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారి రవాణా సౌకర్యార్థం బీటీ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ రహదారి నిర్మాణంతో భక్తుల రాకపోకలతో పాటు స్థానికంగా హోటళ్లు, వ్యాపారాలు పెరిగి ఆదాయ వనరులు పెంపొందుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి దాదాపు రూ. 2,500 కోట్లు వెచ్చిస్తోందన్నారు. గోదావరి పుష్కరాల నాటికి నదీ పరివాహక ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం రూ. 2,000 కోట్లు ఖర్చు చేయనున్నామని అన్నారు. చారిత్రక భద్రాచల దేవస్థాన సమగ్ర అభివృద్ధికి రూ. 276 కోట్లు కేటాయించి నిధులు మంజూరు చేశామని, పిల్లల అక్షరాభ్యాస క్షేత్రమైన బాసర దేవాలయ అభివృద్ధికి రూ. 354 కోట్లు కేటాయించామన్నారు. తెలంగాణలో కోటి 15 లక్షల కుటుంబాలు వుండగా , అందులో కోటి 6 లక్షల కుటుంబాలకు నెలకు ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 71 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామన్నారు. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ, 53 లక్షల కుటుంబాలకు కరెంట్ బిల్లుల భారం తగ్గించామని డిప్యూటీ సీఎం అన్నారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచి, ఏటా రూ. 20 కోట్లు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలు అందిస్తు, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల లక్ష్యంగా పెట్టుకున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని, దీనికోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించిందన్నారు. ప్రతి ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండవ విడత తో మొత్తంగా 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం వేడివేడి అల్పాహారం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పాలు/రాగి జావ అందిస్తున్నామన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో పోటీపడేలా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామన్నారు.సూపర్ ఎల్నినో ప్రభావం వల్ల వర్షభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని, వచ్చే ఏడాది జూలై వరకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున, ప్రజలు, రైతులు ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. నీటి సంరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లో కళా బృందాలు, అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వచ్చే నెల నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణలో పుట్టిన ప్రతి కుటుంబానికి ధీమానిచ్చేలా ఇందిరమ్మ భీమా పథకం ను ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం గారు అన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని, ప్రజలందరికీ దసరా, నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు మిగిల్చినప్పటికీ, కష్టకాలంలో కూడా ఆర్థిక సర్దుబాటు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రులు నవంబర్ 6వ తేదీ లోపు తమ ఓట్లను విధిగా నమోదు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతోందని, ప్రజలంతా ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎంపీ కోరారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రాంత అభివృద్ధిలో రహదారుల నిర్మాణం అత్యంత కీలకమని, రహదారులు మెరుగైతే అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని అన్నారు. మారుమూల గ్రామాల వరకు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఏ ప్రాంతంలోనైనా రోడ్డు వసతి మెరుగైతే అన్ని రకాల అభివృద్ధి పనులు వేగవంతమవుతాయ న్నారు. ఇది పోలీసింగ్ సేవల నిర్వహణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, బందోబస్తు చర్యలకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రాంత ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని, పెద్దఎత్తున అభివృద్ధి చేయాలని జిల్లా వాసిగా, అన్ని విషయాలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం కృషి చేస్తున్నారన్నారు. గుడికి రోడ్లు వేయాలని, ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా రూ. 43 కోట్లు మంజూరు చేసి, ఏన్కూరు నుంచి నాచారం మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు నిధులు కేటాయించిన ఘనత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు.ఏన్కూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఐటిఐ, గోడౌన్ల మంజూరుతో పాటు ఈ ప్రాంతానికి కావలసిన రోడ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. నాచారం నుండి జూలూరుపాడు వరకు రోడ్డు మంజూరు చేయాలని, ఈ రోడ్డు నిర్మాణం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలోని దాదాపు 10 మండలాలకు లింక్ కలుగుతుందని, 7 నుండి 8 కిలోమీటర్ల మేర ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని, రోడ్డు మంజూరుకు డిప్యూటీ సీఎం కు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు రూ. 3.38 కోట్ల బ్యాంక్ లింకేజీ ఋణ చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు.అంతకుముందు డిప్యూటీ సీఎం అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, టీజీఎన్పిడీసీఎల్ డైరెక్టర్ మోహన్ రావు, సిఈ సురేందర్, ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అజ్మీరా సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్పు.. మహిళల ఆటపాటలు, కోలాటాలతో మారుమోగిన పల్లె వాతావరణం



ములుగు జిల్లా ఏటూరునాగారం అక్టోబర్18(మీడియా టుడే)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. పూల పండుగతో గ్రామాల్లో ఎటుచూసినా పండుగ శోభ సంతరించుకుంది. మహిళలు, యువతులు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు.

పూలతో పేర్చిన బతుకమ్మలు.. కనువిందు చేసిన రంగుల అందాలు!

తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను వివిధ ఆకృతుల్లో అందంగా పేర్చారు. ఒక్కో పువ్వును జాగ్రత్తగా అమర్చి, వివిధ రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్న బతుకమ్మల నుంచి పెద్ద బతుకమ్మల వరకు మహిళలు తమ కళాత్మకతను చాటుకున్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి పూలను సేకరించి, సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను సిద్ధం చేశారు. అనంతరం బతుకమ్మలను ఒకచోట చేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల కేరింతలు, బతుకమ్మ పాటలు, పూల సో యగాలతో ఏటూరునాగారం ప్రాంతమంతా సందడిగా మారింది.

ఆటపాటలు, కోలాటాలతో పండుగ సందడి!

బతుకమ్మ వేడుకల్లో మహిళలు సంప్రదాయ పాటలకు అనుగుణంగా అడుగులు వేస్తూ, చప్పట్లు కొడుతూ ఆనందోత్సాహాలతో గడిపారు. కోలాటం ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీజే సంగీతం, సంప్రదాయ బతుకమ్మ పాటల నడుమ మహిళలు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాసభరితంగా మార్చారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ వేడుకల్లో భాగస్వాములై తమ ఆనందాన్ని పంచుకున్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు సమూహాలుగా చేరి ఆడిపాడుతూ పండుగకు మరింత కళ తీసుకొచ్చారు. ఒకవైపు సంప్రదాయ బతుకమ్మ పాటలు, మరోవైపు కోలాటాలు, సంగీత హోరు మధ్య పండుగ ప్రాంగణాలు సందడిగా కనిపించాయి.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ!

బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళల మధ్య ఐక్యతను, కుటుంబాల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేస్తుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటి తరం మహిళలు కూడా ఉత్సాహంగా కొనసాగించడం విశేషం. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. పండుగలో భాగంగా ఒకరినొకరు పలకరించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా గడిపారు.

పండుగ శోభతో కళకళలాడిన ఏటూరునాగారం!

సద్దుల బతుకమ్మ వేడుకలతో ఏటూరునాగారం ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను చేతబట్టి ఆనందంగా పాల్గొన్న దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకలు స్థానిక ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ ఏటూరునాగారంలో మహిళల ఆటపాటలు, కోలాటాలు, రంగురంగుల పూల బతుకమ్మలతో కన్నుల పండువగా సాగింది. సంప్రదాయాలను కాపాడుకుంటూ, సోదరీభావాన్ని చాటుతూ మహిళలు జరుపుకున్న ఈ సంబరాలు అందరి మనసుల్లో ఆనందాన్ని నింపాయి. పూల పరిమళాలు, పాటల సందడి, మహిళల ఉత్సాహంతో ఏటూరునాగారం పండుగ శోభను సంతరించుకుంది.

తుంబూరు దయాకర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రం



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి

ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కి వినతిపత్రం అందించిన ఎదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ విజయ్ ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మరియు కమిటీ బాధ్యులు ఏదులాపురం మున్సిపాలిటీలో వివిధ కాలనీలలో మంజూరైన సీసీ రోడ్లను మరియు డ్రైనేజీల పనుల ను వెంటనే ప్రారంభించాలని అలాగే టీచర్స్ కాలనీ నుండి లక్ష్మీ బృందావనం కాలనీ కి వెళ్లే రోడ్డు చింతచెట్టు బజార్ లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కాలనీలలో అసంపూర్తిగా వదిలేసిన మిషన్ భగీరథ పైపు లైన్ ను పూర్తి చేయాలని పైపులైన్ వేయని కాలనీలలో పైపులైన్ వేసి మంచినీటిని అందించాలని కుక్కల మరియు కోతుల బెడదను నివారించాలని జలగం నగర్ నుండి వరంగల్ క్రాస్ రోడ్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించాలని కోదాడ క్రాస్ రోడ్ నుండి వరంగల్ క్రాస్ రోడ్ వరకు రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని వివిధ కాలనీలలో వీధిలైట్లను ఏర్పాటు చేయాలని రైతు బజార్లను మరియు వాకింగ్ ట్రాకులను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ క్రాస్ రోడ్ నుండి వరంగల్ క్రాస్ రోడ్ వరకు రోడ్డు విస్తరణ పనులు టెండర్లు పూర్తి అయినాయని ఈ వారంలోనే పనులు ప్రారంభిస్తారని అలాగే మున్సిపాలిటీ నిధులనుండి మరియు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిధుల నుండి మంజూరైన పనులు టెండర్లు పూర్తయి పనులు ప్రారంభించడానికి తయారుగా ఉన్నాయని ఈ వారంలోనే వాటిని ప్రారంభించి రోడ్లు వేస్తారని అన్నారు విద్యుత్ అధికారులతో వెంటనే మాట్లాడి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తానని అన్నారు సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడినందుకు దయాకర్ రెడ్డి కి అసోసియేషన్ బాధ్యులు ధన్యవాదాలు తెలియజేశారు పై విషయాలన్నింటిపై వివరంగా చర్చించి సానుకూలంగా స్పందించినందుకు మరియు అసోసియేషన్ నాయకులు జవ్వనబోయిన లింగయ్యకు మున్సిపాలిటీ బయోడైవర్సి కమిటీలో స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం దయాకర్ రెడ్డి కి పూల మొక్కను లింగయ్య అందించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పె న్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. విజయ్, ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు,గౌరవా సలహాదారుడు ఎన్.శంకర్, కోశాధికారి గంధసిరి. మల్లయ్య, సహాయ కార్యదర్శి యా దండ్ల. సాయిబాబా, వలబోయిన. వెంకటరమణ, మద్ది.పుల్లయ్య జవ్వన బోయిన. లింగయ్య, బి. రవి తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

సోమవారం, అక్టోబర్ 19, 2026

శాస్త్రీయ సమాజ నిర్మాణానికి జెవివిలో చేరండి : రాష్ట్ర అధ్యక్షురాలు ప్రొఫెసర్ రజిని



వరంగల్/నర్సంపేట, అక్టోబర్ 18, మీడియా టుడే : శాస్త్రీయ ఫలాలను సామాన్యుల చెంతకు చేర్చి ప్రజలందరిలో శాస్త్రీయ దృక్పథాన్ని కలిగించడం కోసం నిరంతరం కృషి చేస్తున్న జన విజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరి శాస్త్రీయ సమాజ నిర్మాణానికై తోడ్పడాలని జేవీవీ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రొఫెసర్ రజిని పిలుపునిచ్చారు. నర్సంపేట లోని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షులు గుగులోతు సుధాకర్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ రజిని మాట్లాడుతూ మానవుడు రాతియుగం నుండి రాకెట్ యుగంలోకి చేరుకున్నప్పటికీ, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోగతిని సాధించినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా విద్యావంతులైన ప్రజలు కూడా మూఢనమ్మకాల బారిలో పడి తమ జీవితాలను నష్టపరుచుకుంటున్నారని, వీటన్నింటినీ సామరస్యంగా పరిష్కరించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించి వాటికి గల మూల కారణాలను ప్రజలకు వివరించి చైతన్యపరిచినప్పుడే ఈ దేశం సుస్థిరమైన అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో జీవివి కి చేయూతనందించి ప్రజలలో చైతన్యాన్ని కలిగించడానికి విద్యావంతులైన ప్రతి ఒక్కరూ బాధ్యత గా భావించి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కదిలి రావాలని పిలుపునిచ్చారు. జె వి వి వరంగల్ జిల్లా కమిటీ సామాజిక దృక్పథం కలిగిన శాస్త్రీయ అవగాహన కలిగిన చురుకైన కార్యకర్తలతో నిర్మింపబడి ముందుకు సాగుతుండడం అభినందనీయమని, జీవివి జిల్లా ఆరవ మహాసభలలో తీసుకున్న నిర్ణయాలని ఆరవ రాష్ట్ర మహాసభలు అందించిన కార్యక్రమాలని ప్రణాళిక బద్ధంగా నిర్వహిస్తూ ప్రజలలో చిన్నారి విద్యార్థిని, విద్యార్థులలో శాస్త్రీయ అవగాహన కలిగించడం కోసం విరివిగా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. జితేందర్ మాట్లాడుతూ నవంబర్ లో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు 2026 ను స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని జిల్లా కమిటీ సమన్వయంతో సమిష్టిగా కృషి చేసి ఈ సంబరాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 15 వేల మంది విద్యార్థిని విద్యార్థులను చకుముకి సంబరాలలో భాగస్వామ్యం చేయడానికి ముందుకు వచ్చినటువంటి వరంగల్ జిల్లా కమిటీని అభినందించారు. నర్సంపేట కేంద్రంగా వరంగల్ జిల్లా కార్యక్రమాలను నిర్వహించడం ప్రశంసనీయమని ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం తన హాస్పిటల్ భవనంలో ని హాల్ను జిల్లా జెవివి కార్యాలయానికి ఇచ్చి ప్రోత్సహిస్తున్నటువంటి ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.ఎం జయుడుని అభినందించారు. రాష్ట్ర కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. విస్తృత స్థాయి సమావేశ ప్రారంభానికి ముందు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ రజిని మేడం జె వి వి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జె వి వి గౌరవాధ్యక్షులు వివిఎం జయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వి. మాధవి రెడ్డి, పాల కుమారస్వామి, కోశాధికారి బూరుగు నవీన్, డాక్టర్ శంకర్, డాక్టర్ పెండెం భాస్కర్, మోతే ఇంద్రసేనారెడ్డి, అడ్వకేట్ సుమతి, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి చాగంటి యాకయ్య, డాక్టర్ ఉషా ఉదయ్ సింగ్, డాక్టర్ జ్యోతి మేడం, శ్వేత, కుమార్ రెడ్డి, సురేష్, పి. కుమార్, మోతిలాల్, నరసింహ, జగన్, ఎండి. రాయబోస్, జిల్లా ప్రతినిధులు, వివిధ మండలాల చెకుముకి కన్వీనర్స్ పాల్గొన్నారు.

ఎంతో ఘన చరిత్ర కలిగిన ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు...

తొందర్లో డీపీఆర్ సిద్ధం...

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం...

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

నిజామాబాదు అక్టోబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి): ఎంతో ఘన చరిత్ర కలిగిన ఇందూరు ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరైనట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చత్రపతి శివాజీ గురువు సమర్థ రామదాసు నిర్మించిన చారిత్రాత్మక కట్టడం ఖిల్లా రామాలయం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దాశరథి కృష్ణమాచార్యులు జైలు శిక్షణ అనుభవిస్తూ "తెలంగాణ నాకోటి రతనాల వీణ " అని రాసిన గొప్ప చరిత్ర కలిగిన ఖిల్లా రామాలయానికి రోప్ వే మంజూరు కావడం సంతోషకరమన్నారు. పర్యాటక స్థలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సుమారు రూ.35 కోట్ల నిధులతో రోప్ వే నిర్మాణం కానుందని, ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పాలించిన పాలకులు రామాలయ అభివృద్ధిని మరిచారన్నారు. మోదీ ప్రభుత్వం చారిత్రక కట్టడాలపై ప్రత్యేక దృష్టి వహిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగానే పర్వతమాల పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తో కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధి కొరకు గతంలో కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. దీంతో రోప్ వే మంజూరైనట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి నితిన్ ఘట్కరితోపాటు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఖిల్లా రామాలయ అభివృద్ధి పై అనేక సార్లు లేఖలు అందజేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రోడ్లు భవనాల శాఖ అధికారులను, రోప్ వే కంపెనీ ప్రతినిధులను పంపడం సంతోషకరమన్నారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులపై కూడా అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒక్కటి కూడా రాని నియోజకవర్గం ఇందూరు ఒకటేనని చెప్పారు. సమస్యను మంత్రి పొంగిలేటి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. దీంతో ఇటీవల అర్బన్ లోని సౌత్ మండల అర్హులకు ఇళ్లను కేటాయించాలని గుర్తు చేశారు. అలాగే స్థలం లేని వారికి హైదరాబాద్ మాదిరిగా టవర్లు నిర్మించి ఇవ్వాలని చెప్పినట్లు తెలిపారు. ప్రధానంగా స్పెషల్ ఫండ్ కోసం ప్రభుత్వానికి అనేకసార్లు లీగల్ రాసిన స్పందించడం లేదన్నారు. చివరికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయిందన్నారు. స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గ అభివృద్ధి సులువుగా అవుతుందని తెలిపారు. ఇందూరులో కాషాయ జెండా గెలుపును ఓర్చుకోలేక నిధులు విడుదల చేయడం లేదని విమర్శించారు. అవసరపు మాటలు మాట్లాడటమే తప్ప అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ఆలోచించడం లేదన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు ఎర్రం సుధీర్, జగదీష్ కులకర్ణి, మఠం పవన్, రాము, విజయ మల్లేష్ యాదవ్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి మురళి, సుమిత్ర కిషోర్, బంటు ప్రీతి ప్రవీణ్, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చ అధ్యక్షుడు వంశీ, యువ మోర్చ రాష్ట్ర సహ కోశాధికారి విజయ్, ఎస్సీ మోర్చ పురుషోత్తం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలతో భవన నిర్మాణ కార్మికులకు భరోసా: ముమ్మారెడ్డి ప్రేమకుమార్

కూకట్‌పల్లి, అక్టోబర్ 18,మీడియా టుడే ప్రతినిధి



భవన నిర్మాణ కార్మికులు, శ్రామికులకు సంక్షేమ పథకాల ద్వారా జనసేన పార్టీ అండగా నిలుస్తుందని జనసేన రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో సుమారు 300 మంది భవన నిర్మాణ కార్మికులకు ప్రేమకుమార్ చేతుల మీదుగా లేబర్ కార్డులు, ఈ-శ్రమ్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్మికుల కోసం జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మికులు, శ్రామికుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్‌తో పాటు ఏవీబీ పురం జనసైనికులు ప్రసాదరావు, సింహాద్రి, రాజు, పేరంబరావు, లక్ష్మణరావు, శివశంకర్, గోవింద్, దుర్యోధన, ధనుంజయ్, అనంతరావు, కృషి తదితరులు పాల్గొన్నారు.

తాజ్‌పూర్ పంచాయతీ సిబ్బందికి దసరా కానుకగా నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్ సంతోష శ్రీనివాస్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 18/మీడియా టుడే:



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిత్యం సేవలందిస్తున్న పంచాయతీ సిబ్బంది సేవలు ఎంతో కీలకమని అన్నారు. పండుగ సందర్భంగా వారిని కుటుంబ సభ్యులుగా భావించి నూతన వస్త్రాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తాజ్‌పూర్ గ్రామ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్‌రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు ఆర్సీ, అక్టోబరు18/మీడియా టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ రామంతపూర్ లో దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన మండపానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రటరీ చేవెళ్ల బాలయ్య బాబు మరియు కమిటీ సభ్యులు గోటికే సత్తయ్య,చిరునాగుల మల్లయ్య, దొడ్డి వెంకటయ్య, సతీష్, చేవెళ్ల కృష్ణ, భాను, భాస్కర్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటు దొంగతనం' రాజ్యాంగాన్ని అవమానించడమే ఎస్ఐఆర్ ను వెంటనే రద్దు చేయాలి

సిఈసి జ్ఞానేష్ కుమార్ ను అభిశంసించే వరకు పోరాటం ఆగదు

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతల హెచ్చరిక

లోక్ భవన్ ముట్టడి, తోపులాటలు, అరెస్టులు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు18/మీడియా టుడే: ప్రధాని మోదీ తన మురికి రాజకీయాలకోసం సిఈసి జ్ఞానేష్ కుమార్‌తో కలసి ఓట్ల దొంగతనానికి పాల్పడ్డాడని, ప్రజాస్వామ్య దేశంలో 'ఓటు దొంగతనం' రాజ్యాంగాన్ని అవమానించడమే అని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మఠ్రి శ్రీమాన్, నేర్లేకంటి శ్రీకాంత్ లు ఆగ్రహం వ్యక్తం చేసారు. మన ఓటింగ్ వ్యవస్థకు జరిగిన నష్టానికి, గందరగోళానికి కారణమైన సిఈసి జ్ఞానేష్ కుమార్ ను అభిశంసించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ను రద్దు చేసి, సిఈసి జ్ఞానేష్ కుమార్ తక్షణమే అభిశంసించలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) సంయుక్తాధ్వర్యంలో శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ శ్రేణులు జండాలు, ప్లకార్డులు చేతబూని ఎస్ఐఆర్ ను రద్దు చేయాలనీ, ఓట్ చోర్ గద్ది చోడ్, మందిర్ చోర్ ఓట్ చోర్ అబ్ క్యా బాకీ, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని నినాదాలు చేస్తూ హైదరాబాద్, సోమాజిగూడ, లోక్ భవన్ వద్ద బారికేడ్ లను ఛేదించుకొని ముట్టడించడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ శ్రేణుల మధ్య తోపులాటలు జరిగి ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 20న ప్రత్యేక భజన కార్యక్రమం

సమాజ్ సుధారక్ గాయన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం

భైంసా అక్టోబర్ 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ పితామహుడు, బోధిసత్వ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు 1956లో ప్రారంభించిన ధమ్మ చక్ర ప్రవర్తన్ దివస్‌ను పురస్కరించుకొని భైంసా పట్టణంలో ఈ నెల 20వ తేదీన మంగళవారం 70వ ధమ్మ చక్ర ప్రవర్తన్ దివస్ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు బుద్ధ అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్రలోని కుప్టికి చెందిన ప్రఖ్యాత సమాజ్ సుధారక్ గాయన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు, విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ వృత్తుల్లో ఉన్న నిపుణులు, ప్రతి గ్రామానికి చెందిన అంబేద్కరిస్టులు, బహుజన సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి సమాజానికి సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, మానవతా విలువల సందేశాన్ని అందించారని పేర్కొన్నారు. ఆయన చూపిన బౌద్ధ ధర్మ మార్గంలో పయనిస్తూ సమాజంలో చైతన్యం, సామాజిక సమానత్వం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 70వ ధమ్మ చక్ర ప్రవర్తన్ దివస్‌ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ భజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సకాలంలో హాజరై భజనలను ఆస్వాదిస్తూ ధమ్మ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. అందరికీ 70వ ధమ్మ చక్ర ప్రవర్తన్ దివస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ జై భీమ్ నమో బుద్ధాయ. అని బుద్ధ అంబేద్కర్ ఐడల్ ప్రొటెక్షన్ కమిటీ, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఎంవీఎస్ఆర్ కళాశాల ఘటనలో గాయపడిన విద్యార్థులకు పరామర్శ

విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు

నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 18 న్యూస్ :



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎంవీఎస్ఆర్ కళాశాలలో దాండియా నైట్ కార్యక్రమం సందర్భంగా చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో గాయపడిన విద్యార్థులను మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు పరామర్శించారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడిన అందెల శ్రీరాములు, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. విద్యార్థులు త్వరగా కోలుకునేలా అవసరమైన వైద్య సహాయం అందించాలని సూచించారు. ప్రమాదం కారణంగా విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఆందోళన పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల సందర్భంగా విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యుల నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో సంబంధిత యాజమాన్యాలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, గాయపడిన విద్యార్థులందరూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అందెల శ్రీరాములు ఆకాంక్షించారు.

ఆమీన్ పూర్ దసరా ఉత్సవాలకు ఆహ్వానం

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 18 :



పటాన్ చెరు నియోజకవర్గం బీరంగూడ- శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద విజయదశమి సందర్భంగా రావణ దహన కార్యక్రమానికి రావాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి నీల మధు ముదిరాజ్ ను దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్, అమీన్ పూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డిలు ఆహ్వానించారు. పండుగ సాయన్న జయంతిని అక్టోబర్ 22వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్న క్రమంలో, రాష్ట్రవ్యాప్తంగా అదే రోజున పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణలు, జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా, నాగర్‌కర్నూల్ మండలం, మంతటి గ్రామంలో నిర్వహించనున్న పండుగ సాయన్న విగ్రహావిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎర్రమోని సలేశ్వరం ముదిరాజ్, సంఘం సభ్యులు నన్ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు.

ఎండిపోయిన పంటను పరిశీలించి,రైతుకు ఆర్థిక సాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 18)

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గట్టు శివారులో వడ్డే చింతల నరసింహులు ఎండిపోయిన వరి పంటను తన్నీరు హరీష్ రావు పరిశీలించిన సందర్భంగా నేడు వారి సూచన మేరకు బాసు హనుమంతు నాయుడు రైతుకు ఆర్థిక సహాయం అందజేసి,ధైర్యం చెప్పారు.మాకు బోర్ మోటర్లు ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు సరఫరా సరిగా ఇవ్వనందునే మా పొలం ఎండిపోయిందని, రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. గత కెసిఆర్ ప్రభుత్వంలో మాకు 24 గంటల కరెంటు,నీరు పుష్కలంగా ఉండేవని రైతు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు తిమ్మప్ప,సాకి డేవిడ్,బాసు గోపాల్,తీం వెంకటేష్, ఎస్.రాము నాయుడు వీరారెడ్డి,రొల్లి కృష్ణ కర్రెప్ప,రాయపురం నరసింహులు,గురు స్వామి,బాసు బొజ్జయ్య నాయుడు,సామెలు,మద్దిలేటి, పిల్లి నరసింహులు తిమ్మప్ప,ఖుజూ నరసింహులు ముని, పెద్ద వెంకటేష్, గౌళ్ళ నరసింహ,రాముడు,లక్ష్మణ వీరేష్,మహేంద్ర, ఆంజనేయులు, రవి,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో 20న ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవ వేడుకలు

- బుద్ధ విహార్ టెక్డిలో సామూహిక వందనానికి ఏర్పాట్లు.

- బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు అధిక సంఖ్యలో పాల్గొనాలి బుద్ధ విహార్ టీం.

భైంసా అక్టోబర్ 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:

భైంసా పట్టణంలోని ఉన్న బుద్ధ విహార్ టెక్డిలో విహార్ టీం ఆధ్వర్యంలో ఈ నెల 20న 70వ ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవాన్ని పురస్కరించుకొని సామూహిక వందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ముందుగా పంచరంగుల బౌద్ధ ధమ్మ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం సామూహిక బుద్ధ వందన కార్యక్రమం నిర్వహిస్తారు. భారతదేశ చరిత్రలో సామాజిక సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం అనే విలువలకు ప్రత్యేక స్థానం ఉందని, ఈ విలువలను ప్రజల్లో మరింతగా విస్తరించడమే ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవ ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బౌద్ధ ధమ్మ సందేశం, భారత రాజ్యాంగ విలువలు, సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం ఆవశ్యకతపై ప్రసంగాలు నిర్వహించనున్నారు. బౌద్ధ ధమ్మ బోధనలను ఆచరిస్తూ మానవతా విలువలను పెంపొందించాలని, కులమత భేదాలకు అతీతంగా సమానత్వ భావనతో ముందుకు సాగాలని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇవ్వనున్నారు. ముధోల్ నియోజకవర్గంతో పాటు భైంసా పట్టణంలోని బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు, యువత, ధమ్మ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

హైమాక్స్ లైట్స్ పునరుద్ధరించిన సర్పంచ్ సత్యనారాయణ యాదవ్

ఆలేరు ఆర్సీ, అక్టోబరు18/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో నడి బొడ్డున ఉన్నటువంటి హైమాక్స్ లైట్స్ గత 15 సంవత్సరాలుగా వెలుగులకు నోచుకోక మూతపడిన దానిని ప్రస్తుత సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మరల పునరుద్ధరించడం జరిగింది. గ్రామం నడిబొడ్డులో వెన్నెలను తలపించేలా లైట్లు వెలుగునిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగుల ఆనంద్ యాదవ్ మాజీ సర్పంచ్ మక్తాల వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచోజు అమరేంద్ర చారి విజయ డైరీ చైర్మన్ ఎడమ మోహన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ కడకంచి రామ నర్సయ్య వార్డు మెంబర్ ఇంద్రాల అంజయ్య కాంగ్రెస్ నాయకులు మెట్టు అంతిరెడ్డి మెట్టు భాస్కర్ రెడ్డి మక్తాల రమేష్ కడకంచి కుమారు మెట్టు శేఖర్ రెడ్డి మక్తాల నరసయ్య యమగాని రాజయ్య నాగుల సందీప్ యాదవ్ కొలిచెలిమి బిక్షం నాగుల పూర్ణచందర్ రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డుకు మోక్షం దసరా పండుగ వేళ తీపి కబురు

రూ.11 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సుముఖత

ఫలించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృషి



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :మీడియా టుడే,అక్టోబర్ 18 : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల ప్రజలకు బతుకమ్మ-దసరా పండుగల వేళ రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మార్గం సుగమమైంది. అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారి పనులను తిరిగి చేపట్టేందుకు ప్రభుత్వం రూ.11 కోట్లు మంజూరు చేయగా, దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశారు.

పెండింగ్ బిల్లులతో నిలిచిన పనులు

గత ప్రభుత్వ హయాంలో బిల్లులు పెండింగ్‌లో పడటంతో కాంట్రాక్టర్ రోడ్డు పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై వివిధ రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, అఖిలపక్ష నాయకులు ఆందోళనలు నిర్వహించారు. నిరాహార దీక్షలు చేపట్టడంతో పాటు నిరసనల సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తోపులాట కూడా చోటుచేసుకుంది.

శాసనసభలో ఎమ్మెల్యే గళం

రోజురోజుకూ జటిలంగా మారుతున్న ఈ రహదారి సమస్యను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లుల చెల్లింపుతో పాటు మిగిలిన పనులను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పట్టుబట్టారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆమరణ నిరాహార దీక్షకు దిగాల్సి వస్తుందని హెచ్చరించి, రహదారి నిర్మాణం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారు.

రూ.11 కోట్ల నిధుల మంజూరు

ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సప్లిమెంటరీ నోట్ విడుదల చేసి నిధుల మంజూరుకు మార్గం సుగమం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వం రూ.11 కోట్లు మంజూరు చేయడంతో రహదారి నిర్మాణ పనులను తిరిగి చేపట్టేందుకు అవకాశం ఏర్పడింది.

దసరా తర్వాత పనులు ప్రారంభం

ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం, దసరా తర్వాత పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడంతో గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణంపై ప్రజల్లో ఆశలు చిగురించాయి. రహదారి పూర్తయితే ఈ ప్రాంత ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు వాహనదారుల ఇబ్బందులు తగ్గనున్నాయి. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శాసనసభలో సమస్యను ప్రస్తావించి, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రయత్నాలు ఫలించడంతో గన్నేరువరం మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

కాళమ్మ తల్లి ఆలయంలో ఘనంగా యజ్ఞ, హోమాలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

కుల్కచర్ల, (మీడియా టుడే)అక్టోబర్ 17:



కుల్కచర్ల గ్రామ శివారులో కొలువైన శ్రీ కాళమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం యజ్ఞ, హోమ క్రతువులు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. గ్రామానికి చెందిన వడ్ల రాజశేఖర్ చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే వేద పండితుల మంత్రోచ్ఛారణలు హోమ గుండంలో ప్రత్యేక ద్రవ్యాలను సమర్పిస్తూ యజ్ఞాన్ని సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేపట్టి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ వేడుకకు విశ్వకర్మ సంఘం సభ్యులు, స్థానిక గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో సందడిగా మారింది. గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. పూజా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన భక్తులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.

ఎల్ నినో ప్రభావం నుండి ప్రజలను కాపాడండి

మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను ప్రార్థించిన బిజె ఎల్పీపి ఉపనేత పాయల్ శంకర్

మీడియాటుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 18



దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా తెలంగాణ బిజె ఎల్ పి ఉప నాయకుడు మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్యే గౌరవనీయ పాయల్ శంకర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు, తపస్ రామడుగు మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రేమ్చంద్రారెడ్డి తో కలిసి కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకున్న తర్వాత తెలంగాణ బిజెపి శాసనసభ పక్ష ఉప నేత పాయల్ శంకర్ మాట్లాడుతూ కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మహత్యులు గౌరవనీయ బండి సంజయ్ ఇంత పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని మహాశక్తి ఆలయంలో నిర్వహించడం అభినందనీయమని వారికి అమ్మవారి కృపా కటాక్షాలు ఎంతో మెండుగా ఉన్నాయని అదేవిధంగా తెలంగాణ ప్రజలందరూ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఎల్ నినో ప్రభావం వలన ఎదుర్కొంటున్న కరువు కాటకాల ప్రమాదం నుండి కాపాడాలని ప్రజలందరూ సుఖశాంతులతో విలసిల్లాలని అమ్మవార్లను కోరుకున్నానని తెలియజేశారు.

శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన


శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 18:



శిల్పారామం మాదాపూర్‌లో సద్దుల బతుకమ్మ పండుగ రోజు పురస్కరించుకొని శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మలను పేర్చి సాయంత్రం బతుకమ్మ ఆటను సందర్శకులతోటి ఆడుకున్నారు. భువనేశ్వర్ నుండి విచ్చేసిన రోజ్లిన్ మోహాపాత్ర తన శిష్య బృందం చే ఒడిసి నృత్య ప్రదర్శనలో భో శంభో, జనసమ్మోహినీ పల్లవి, యుగే యుగే జగన్నాధ్ అంశాలను అనుష్క, సలోని, అర్పితా, పల్లవి, సాయి స్నేహ, సాయి శ్రాధ లు ప్రదర్శించి మెప్పించారు . కూచిపూడి నృత్య ప్రదర్శన లో కుమారి యశస్వినీ శ్రీ బృందం "త్రిదేవి " కూచిపూడి నృత్య రూపకం ఆద్యంతం అలరించింది. లక్ష్మి, పార్వతి సరస్వతి దేవి లు దుష్ట శిక్షణ కావించటానికి దుర్గ అమ్మవారిగా అవతరించడం కళ్ళకు కట్టినట్లు గ ప్రదర్శించారు. పాల్గొన్నవారు, లక్ష్మి ప్రియా, కార్తీక, దీప, అనూష, జోషిత హాసిని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

నవరాత్రి ఉత్సవాల్లో బీజేపీ నేత ఈర్ల రాజు ముదిరాజ్ ప్రత్యేక పూజలు

అమీన్‌పూర్, అక్టోబర్ 18 (మీడియా టుడే):



అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకుడు మాణిక్ యాదవ్‌తో కలిసి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గండిగూడ గ్రామంలో సత్యనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గండిగూడ కాలనీలో శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యజ్ఞహోమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కిష్టారెడ్డిపేట దుర్గానగర్ కాలనీలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు శాంతిదేవి కుటుంబంలో జరిగిన చిన్నారుల ధోతి--శారీ వేడుకకు హాజరై ఆశీర్వదించారు. అనంతరం స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ భక్తి మనిషికి ఆధ్యాత్మిక బలాన్ని అందిస్తుందని, ధర్మం సన్మార్గంలో నడిపిస్తుందని, సేవ సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో మహేష్ పటేల్ ముదిరాజ్, మంన్యె రాములు ముదిరాజ్, బాలరాజు ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, సముద్రాల రాకేష్ గుప్తా, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి



సూర్యాపేట, అక్టోబర్ 18. మీడియా టుడే:

స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఆయనతో పాటు పాల్గొన్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు తదితరులు కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావట్లే, ఏంచేయాలో దిక్కుతోచక ఈ ప్రభుత్వం చేతులెత్తేస్తుంది. ముఖ్యమంత్రి, మంత్రులు కేవలం స్కాములు, వాటాల కొరకే పనిచేస్తున్నరు. ఈ రాష్ట్రంలో కరువు పరిస్థితి స్పష్టంగా కనపడుతుంది. తెలంగాణ నుంచి పారుతున్న నీళ్లతోనే ఆంధ్ర లబ్ధిపొందుతుంది. ఇప్పటి వరకు కృష్ణలో మనం 18 టిఎంసి ల నీళ్లు కూడా వాడలేదు. కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేస్తే ప్రతీ చెరువు నిండేది, తెలంగాణ ప్రాజెక్ట్ లు అన్నీ నిండుకుండలా ఉండేవి, గోదావరి నుండి 250 టిఏంసి లు ఎత్తుకునే వాళ్లం, కెసిఆర్ హయాంలో తెలంగాణ కు కరువు అనేదే లేకుండే, కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేది. కేవలం ఈ ప్రభుత్వం నిరక్ష్యం వల్లనే కరువు పరిస్థితి దాపురించింది. సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుకు తట్టేడు మట్టి, మాలు అవసరం లేకుండానే ప్రారంభించవచ్చు. ఎల్నినో వస్తదని ఏడాది ముందునుంచే నివాణులు చెబుతున్నారు, ముందే తెలిసి కూడా ఈ ప్రభుత్వం ఏంపట్టనట్టు నిద్రావస్థలో ఉన్నది. కెసిఆర్ హయాంలో రెప్పపాటు కరెంట్ పోనీ రాష్ట్రంగా రికార్డు స్టష్టించింది. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో కరెంట్, నీళ్ల సమస్య ఎవరిని అడిగినా చెప్తారు. యాదాద్రి ఫవర్ ప్లాంట్ విషయంలో వాళ్లు మాట్లాడేవన్నీ పచ్చి అబద్దాలు, అధికారుల నిర్లక్ష్యం ఉంటే తెలిసిన వెంటనే మెమోలు ఇవ్వొచ్చుకదా, ఈ ప్రభుత్వం ఉద్యోగస్తులను బలిచేసే కుట్రలు చేస్తున్నది, ప్రయివేట్ బొగ్గు కమిషన్లకు ఆశపడి సింగరేణిని బదనాం చేస్తున్నారు. పదేపదే చెబుతున్నాం ఈ కరువుకు ఎల్నినో కారణం కాదు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యమే, మీకు చేతకాకపోతే మాకు అప్పగించండి, విద్యుత్, నీళ్లు ఎట్లా ఇవ్వొచ్చో చూపిస్తాం. మన రాష్ట్ర వనరులను దోచి పరాయి రాష్ట్రాన్ని బాగు చేసేందుకే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది. ఈ విషయాన్ని ఉద్యోగస్తులు, అన్ని రంగాల ప్రజల గమనిస్తున్నారు, మళ్లీ కెసిఆర్ రాగనే అన్నింటిని ఎలా పునరావృతం చేసుకోవాలో మాకు తెలుసు.

బడగాంలో ఘనంగా వర్షవాస్ ముగింపు కార్యక్రమం

బుద్ధుడి బోధనలు ఆచరించాలి- ఘడ్వాలే ప్రభాకర్

భైంసా అక్టోబర్ 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:



భైంసా మండలం బడగాం గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం వర్షవాస్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్మల్ జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షుడు వాగ్మారే రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఘడ్వాలే ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా బుద్ధున్ని విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి, అంబేద్కర్, రమాబాయి చిత్రపటాలకు పూలు సమర్పించారు. అనంతరం బౌద్ధ సంప్రదాయాల ప్రకారం బుద్ధ వందనాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఘడ్వాలే ప్రభాకర్ మాట్లాడుతూ వర్షవాస్ ముగింపు కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని అన్నారు.గౌతమ బుద్ధుడు ప్రపంచానికి అహింస, కరుణ, సమానత్వం, శాంతి మార్గాలను బోధించారని తెలిపారు.బుద్ధుడి బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వర్షవాస్ కార్యక్రమంలో భాగంగా ఒకరోజు ఉపవాసం ఉన్నవారికి గ్రామ బౌద్ధ ప్రజలు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాగ్మారే అబ్బారావు, భైంసా బుద్ధ విహార్ టీం సభ్యులు, భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు, గ్రామ బౌద్ధ ప్రజలు పాల్గొన్నారు.

ఝరాసంగం దేవస్థానం డైరెక్టర్‌గా ఏ. వీర్ శెట్టి నియామకం

నూతన డైరెక్టర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లా ఝరాసంగంలోని ప్రసిద్ధ శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్‌గా ఏ. వీర్ శెట్టి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ ఆదివారం వీర్ శెట్టిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనిచేయాలని ఎంపీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ ఏ. వీర్ శెట్టి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, డీసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చంద్రశేఖర్, మాజీ జెడ్పీ చైర్మన్ సునీత హనుమంతరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం డైరెక్టర్‌గా ఏ. వీర్ శెట్టి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దేశ రాజధాని ఢిల్లీ సందర్శన కల నెరవేర్చాలన్నదే నా సంకల్పం, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 18

ఇటీవలతపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతి రావు చొరవతో కేంద్ర హోంశాఖ సహాయ మాత్యులు బండి సంజయ్,కుమార్,సహకారం ఆతిథ్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెదిరకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులుఢిల్లీ, ఆగ్రా విహారయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు, తపస్ రామడుగు మండల శాఖ ప్రధాన కార్యదర్శి మండల ప్రేమ్చంద్రారెడ్డి తో కలిసి వెదిర ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు కోటరాజమౌళిఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కేంద్ర మంత్రి ని కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని చారిత్రక ప్రదేశాలు, చట్టసభలు ఆగ్రాలోని ప్రపంచ వింతల్లో ఒకటైన తాజ్ మహల్ సందర్శన ఒక కలగా మిగిలిపోకూడదని వారి కలలను నిజం చేయడమే తన కర్తవ్యం గా భావించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు దేశ రాజధాని ఢిల్లీ మరియు దాని పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి ఇతర ముఖ్యమైన సందర్శన స్థలాలు, ప్రపంచ వింతల్లో ఒకటైన ఆగ్రాలోని తాజమహల్,చూపించడానికి తన శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నానని రాబోయే కాలంలో మరిన్ని పాఠశాలలకు ఈ అవకాశం కల్పిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కలలు నెరవేర్చడం మరియు వారి సర్వతో ముఖాభివృద్ధికి మంత్రి సహకారానికి, విశాల హృదయానికి తపస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అన్నమనేని తిరుపతిరావు, రామడుగు మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రేమ్ చంద్రారెడ్డి,వెదిర ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయుడు కోటరాజమౌళిఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

పీజేఆర్ స్టేడియంలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ నాయకులు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 18:



చందానగర్ డివిజన్ పీజేఆర్ స్టేడియంలో పూజిత జగదీశ్వర్ గౌడ్ శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలంగాణ స్టేట్ ప్లానింగ్ కమిషన్ బోర్డు వైస్ చైర్మెన్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆడపడుచులు ఎంతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ పాటలతో, ఆటపాటలతో వేడుకను ఘనంగా జరుపుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. మహిళలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ , నిర్వాహకురాలు పూజిత జగదీశ్వర్ గౌడ్ , శ్రీ కృష్ణ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక మహిళలు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత

ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



కులకచర్ల,(మీడియా టుడే) అక్టోబర్ 17:

దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కులకచర్ల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు, జిల్లా అధ్యక్షులు యు. రమేష్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు తిప్పికొడుతున్నారని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట గౌడ్, డాక్టర్ ఈశ్వరప్ప, శంకర్ నాయక్, పరమేశ్వర్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, గిరామోని శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సౌమ్య రెడ్డి, సర్పంచ్ వర్వాళ్ళ అంజిలయ్య, స్వప్న గోపాల్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణ చిరు వ్యాపారులకు రూ.5 లక్షల వడ్డీలేని రుణాలు అందించాలి

పేద కార్మికులకు ఇళ్ల స్థలాలు, గృహాలు కల్పించాలి.

ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ డిమాండ్

సూర్యాపేట / హుజూర్ నగర్, అక్టోబర్ 18. మీడియా టుడే:



రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో రోడ్ల పక్కన వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ.5 లక్షల వడ్డీలేని రుణాలు అందించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్‌లోని వర్తక సంఘం మీటింగ్ హాల్‌లో మద్దం నాగేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ చిరు వ్యాపారుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో పేద చిరు వ్యాపారులకు రుణాలు అందించే పథకాలు అమలయ్యాయని, ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా అర్హులైన పేద కార్మికులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రామస్వామి గట్టు వద్ద ఇళ్లు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం యూనియన్ సభ్యత్వ నిధులను సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమర్నాథరెడ్డి, చింతకాయల రాము, లక్క వెంకన్న, రబ్బాని, మోహిను భాష, రమణ, రూప, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జర్నలిస్టులకు ఇంటి నిర్మాణ బిల్లులు

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు కేటాయిస్తాం

టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గ సన్మాన కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్



నారాయణఖేడ్, అక్టోబర్ 18:

ఇంటి స్థలాలు మంజూరై, ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు త్వరలోనే నిర్మాణ బిల్లులు అందజేస్తామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలాలు కేటాయించేందుకు కృషి చేస్తామని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ అన్నారు.ఆదివారం ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్‌తో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నారాయణఖేడ్‌తో పాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రస్తుత ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినట్లు గుర్తుచేశారు. ఇంటి నిర్మాణాలు చేపట్టిన జర్నలిస్టులకు సంబంధించి బిల్లుల ప్రక్రియ ప్రారంభమైందని, త్వరలోనే అర్హులకు బిల్లులు అందజేస్తామని వెల్లడించారు. అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం కేటాయించేందుకు, ఇల్లు నిర్మించుకునేలా అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాల భద్రతకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిగాల మానిక్ ప్రభు, నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షుడు పుట్టి సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, కోశాధికారి ఇబ్రహీం, ఉపాధ్యక్షులు అంజనేయులు, శరణప్ప, ఫైయజ్, డైనియల్, సిద్ధరాం, పుండ్లిక్ నాగ్ శెట్టి, మోహన్ రాథోడ్, సలహాదారుడు అరుణ్, బాద్యులు హబీబ్ ఉల్లా, శయబాజ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ పటాన్‌చెరు నియోజకవర్గ చైర్మన్‌గా అనుమండ్ల వినయ్

పటాన్‌చెరు:



నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ (చీఎఛజీజ) పటాన్‌చెరు నియోజకవర్గ చైర్మన్‌గా అనుమండ్ల వినయ్ నియమితులయ్యారు. ఈ మేరకు నారాయణఖేడ్ లోని కమిషన్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం ఈ రోజు ఆయనకు ఈ నియామక పత్రాన్ని అందజేశారు. సమాజంలో మానవ హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర చైర్మన్ తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో బాధితులకు అండగా ఉంటూ, సంస్థ ఆశయాలకు అనుగుణంగా అనుమండ్ల వినయ్ బాధ్యతాయుతంగా పనిచేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అనుమండ్ల వినయ్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం గారికి, కమిషన్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మానవ హక్కుల ఉల్లంఘన జరగకుండా చూస్తానని, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు వినయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

నగునూరు శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా నగునూరులోని శ్రీశ్రీశ్రీ దుర్గా భవాని దేవాలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారు అమ్మవారిని ప్రార్థించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

గణపురం ఎస్.ఐ. బి. అశోక్



భూపాలపల్లి / గణపురం మీడియా టుడే అక్టోబర్ 18

గణపురం మండలంలో సద్దుల బతుకమ్మ దసరా వేడుకల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం ఎస్ ఐ బోరగాల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ ఆదివారం జరగనున్న సద్దుల బతుకమ్మ, మంగళవారం జరగనున్న దసరా వేడుకలను మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, గ్రామల్లో ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అనవసరమైన గొడవలకు తెరలేపిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని, మద్యం మత్తులో అల్లర్లు గొడవలు చేస్తూ ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని, మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని, మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులుతప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో పోలీసు నిఘా ఉంటుందని, ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండుగ నిర్వహించుకొని మిగతా వారికి ఇబ్బంది కలగకుండా సంతోషంగా ఉండాలని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు.

మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మర్కుక్ అక్టోబర్ 18మీడియా టుడే



బతుకమ్మ పండుగ ముగింపు వేడుక అయిన సద్దుల బతుకమ్మ మర్కుక్ మండలం శివారు వెంకటాపూర్ దామారకుంట ఎర్రవల్లి మార్కుక్ మార్కుక్ తో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.9 రోజుల పాటు పూల బతుకమ్మను భక్తి శ్రద్ధలతో కొలిచిన ఆడపడుచులు చివరి రోజున 5 రకాల సద్దులు పెరుగు సద్ది పులిహోర నువ్వుల సద్ది చింతపండు సద్ది బెల్లం సద్ది తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. చెరువు వద్ద మహిళలు బతుకమ్మలను చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ అంటే కేవలం పండుగ కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, సంస్కృతికి ప్రతీక అని మండల ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మవేడుకల్లో గ్రామల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు పాలకవర్గ సభ్యులు నాయకులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

5 లక్షల కాంట్రాక్ట్.. ప్రభుత్వ విద్యుత్‌తో ఏర్పాట్లు?

స్వర్ణభారతి బతుకమ్మ ఘాట్‌లో విద్యుత్ వినియోగంపై అనుమానాలు!

లైటింగ్, సౌండ్ సిస్టం, జనరేటర్‌కు నిధులు కేటాయించినా.. ప్రభుత్వ కరెంటే వినియోగిస్తున్నారా?

మున్సిపల్ అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు!

ప్రజాధనం ఖర్చు ఒకవైపు.. ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం మరోవైపు?



కొత్తగూడెం, అక్టోబర్ 18 వినోద్ మీడియా టుడే

దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రామవరం స్వర్ణభారతి బతుకమ్మ ఘాట్ వద్ద విద్యుత్ దీపాల అలంకరణ, సౌండ్ సిస్టం, జనరేటర్ తదితర సౌకర్యాల కోసం సుమారు రూ.5 లక్షలతో కాంట్రాక్ట్ ఇచ్చినట్లు సమాచారం.అయితే, జనరేటర్ వినియోగానికి బదులుగా ప్రభుత్వ విద్యుత్‌ను అనధికారికంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.భక్తుల సౌకర్యార్థం లక్షల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్న మున్సిపాలిటీ, ఆ నిధులు నిర్దేశించిన పనులకే వినియోగమవుతున్నాయో లేదో పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్ట్‌లో జనరేటర్ ఏర్పాటుకు నిధులు కేటాయించినప్పటికీ, ప్రభుత్వ విద్యుత్ సరఫరాను వినియోగిస్తున్నారన్న ఆరోపణలు నిజమైతే, అందుకు సంబంధించిన ఖర్చుల లెక్కలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది.

జనరేటర్‌కు నిధులు.. విద్యుత్ బిల్లు ప్రభుత్వానికా?

ప్రత్యేకంగా జనరేటర్ కోసం నిధులు కేటాయించినప్పుడు దానిని వినియోగించకుండా ప్రభుత్వ విద్యుత్‌ను ఉపయోగించాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అసలు కాంట్రాక్ట్ నిబంధనల్లో జనరేటర్ వినియోగానికి ఎంత మొత్తం కేటాయించారు. విద్యుత్ వినియోగానికి సంబంధించి అధికారిక అనుమతులు ఉన్నాయా? వినియోగించిన విద్యుత్‌కు బిల్లు ఎవరు చెల్లిస్తున్నారు. అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.మరోవైపు, కాంట్రాక్ట్ పనుల అమలును పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని గుర్తించారా? లేక తెలిసినా పట్టించుకోవడం లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

విచారణతోనే వెలుగులోకి వాస్తవాలు!

రూ.5 లక్షల కాంట్రాక్ట్‌కు సంబంధించిన టెండర్ వివరాలు, బిల్లులు, జనరేటర్ వినియోగం, విద్యుత్ కనెక్షన్ అనుమతులను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది. కాంట్రాక్ట్ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ విద్యుత్‌ను వినియోగించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.ప్రజాధనం వినియోగంలో పారదర్శకత పాటించాల్సిన మున్సిపల్ యంత్రాంగం ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు ఎలాంటి వివరణ ఇస్తారో వేచి చూడాలి.



లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూర వెంకటేశం ఎన్నిక

అధ్యక్షులుగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం ఎన్నిక

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 18



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులుగా శ్రీ మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఉపాధ్యక్షులుగా చేగూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నారి లింగస్వామి, కార్యదర్శిగా బూడిద బాబు, కోశాధికారిగా ఎమ్మె లింగస్వామి, గౌరవ అధ్యక్షులుగా పోలు నాగయ్య, గంగారం రమేష్, కోక్కల సత్యనారాయణ లు ఎన్నుకోవడం జరిగింది.అనంతరం అధ్యక్షులు కూర వెంకటేశం మాట్లాడుతూ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి లైట్ మోటార్స్ వెహికల్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకున్న ఓనర్స్ కు డ్రైవర్స్ కు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ యూనియన్ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సహకరిస్తూ యూనియన్ అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సందర్భంగా యూనియన్ సభ్యులకు తెలిపారు.

శ్రీ మానసాదేవి దర్శించుకున్న భవాని భక్తులు

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే అక్టోబర్ 18 :



దాచారం గ్రామానికి చెందిన రెడ్డవేని పవన్ సాయి భవాని స్వాములు టీమ్ కాశింపేట గ్రామంలో నెలిసిన స్వయంభు శ్రీ మానసా దేవి ఆలయంలో అర్చన చేసి మానసదేవినీ దర్శనం చేసుకున్నారు అనంతరం పారువేల్ల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో పూజాలు నిర్వహించడం జరిగింది.ఈ పూజా కార్యక్రమంలో భవాని భక్తులు కోడి ముంజ విక్రమ్ భవాని ,కందుకూరి వెంకటేష్ భవాని ,చెప్పాల పరశురాములు భవాని , ఓదెల స్వామి భవాని , దురుమిట్ల విన్ను భవాని పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

విజయ దశమి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి

ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ

సూర్యాపేట, అక్టోబర్ 18. మీడియా టుడే:

జిల్లా ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. పండుగ వేళ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. బెట్టింగ్‌లు, జూదం, గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, పండుగలను సంప్రదాయబద్ధంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. దసరా సెలవుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంటి భద్రత కోసం సీసీ కెమెరాలు, అల్లారం వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పండుగ కోసం స్వగ్రామాలకు వచ్చే యువత గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని ఎస్పీ సూచించారు. దసరా సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదకర ప్రాంతాల్లో ఆడుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

అత్యవసర సమయంలో సంప్రదించండి

డయల్ 112


సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 8712686026, 8712686057

లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.

పేద మహిళకు బీజేపీ నాయకుల సన్మానం

రూ.20కే ఆరు ఇడ్లీలు విక్రయిస్తూ జీవనం- చీడ సుభద్ర సేవలకు అభినందనలు

కోదాడ, అక్టోబర్ 18 (మీడియా టుడే):



కోదాడ పట్టణంలోని 16వ వార్డుకు చెందిన చీడ సుభద్ర అనే పేద మహిళ తక్కువ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ జీవనం సాగిస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లోనూ రూ.20కే ఆరు ఇడ్లీలు, నాణ్యమైన చట్నీ అందిస్తూ ఇంటింటికీ తిరిగి విక్రయిస్తున్నారు. తన శక్తికి తగ్గట్టుగా కష్టపడి జీవనం సాగిస్తున్న ఆమెను గుర్తించిన బీజేపీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మహిళా సాధికారతకు, ఆత్మగౌరవంతో జీవించాలనే తపనకు చీడ సుభద్ర ఆదర్శంగా నిలుస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని కొనియాడారు. ఆమెకు భారతమాత చిత్రపటాన్ని అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రవాస్ కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, బీజేపీ యువ నాయకులు ఏపూరి సత్యరాజు మాదిగ, గుమ్మడవెల్లి సోమయ్య, తిరుపతయ్య, గోపి, వెంకట, గోపాలరావు, మహేష్, నరేంద్ర, హరికృష్ణ, నరేష్, విజయ్, సురేష్ తదితర యువకులు, పెద్దలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు."మానవసేవే మాధవసేవ" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

నాడు వెలవెల నేడు కలకల

కోదాడ సంత అభివృద్ధిలో మార్క్ చూపిస్తున్న మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్

దళారులకు అడ్డుకట్ట వేసిన చైర్మన్

సంత అభివృద్ధిపై తనదైన శైలిలో ప్రత్యేక ఫోకస్



కోదాడ, అక్టోబర్ 18 (మీడియం టుడే):

సింప్లిసిటీ ఎలాంటి ఆర్భాటాలు లేకుండా తన వంతుగా సంత అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ. చెక్ పోస్ట్ వద్దకు స్వయంగా వెళ్లి రికార్డుల పరిశీలన చేస్తున్న చైర్మన్ తిరుపతమ్మ. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సంత లో ఎక్కడ అవినీతి లేకుండా చేసిన చైర్మన్. నీతి నిజాయితీగా పనిచేయాలని ఉద్దేశంతో కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి నిజమైన పార్టీ కార్యకర్తకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా చదువుకున్న మహిళకు అవకాశం ఇవ్వాలని ఉద్దేశంతో స్థానిక శాసనసభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు నమ్మకాస్తులుగా కరుడుగట్టిన పార్టీ విధేయుడైన పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు మండలంలో పార్టీని ముందుండి నడిపించిన వేపూరి తిరుపతమ్మ సుధీరులకు కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారు మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు.అప్పటినుండి తనకచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సంకల్పంతో సంత అభివృద్ధి కోసం ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే ముందు సంతలో ఉన్న లోటుపాట్లను తెలుసుకొని రైతులకు వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతుగా సంత అభివృద్ధిని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు చైర్మన్ తిరుపతమ్మ సుధీర్.గత 10 సంవత్సరాలకు ముందు పదవిలో కి రానప్పుడు దళారులు పిసి వసూలు అంటూ వ్యాపారస్తులను రైతుల దగ్గర బెదిరింపులు చేసి డబ్బులు వసూలు చేసేవారు సంత అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసి ఎక్కడ వేసిన గొంగడి లెక్క ఉన్న సంతను నేడు తాగునీటికి ఇబ్బందు లేకుండా పరిశుభ్రంగా ఉంచుతూ దందాలు లేకుండా బెదిరింపులు లేకుండా పిసి వసూలు లేకుండా చేసి నేరుగా రైతులకు వ్యాపారస్తులు సంతకు వచ్చి కొనుగోలు అమ్మకాలు చేసే విధంగా వ్యాపారస్తులు రైతులను అడిగి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వయంగా వారితోనే పాలకవర్గ సభ్యులతో చర్చించి మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారు రహదారులకు చెస్ కట్టుకునే విషయంలో కఠినమైన నిర్ణయాలు తీసుకుంటూ రైతులతో వ్యాపారస్తులతో శభాష్ అనిపించుకుంటున్నారు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారస్తుల వాహనాలు కట్టే చేస్ విషయంలో ఎలాంటి అవక తవకలు జరగకుండా స్వయంగా రాత్రి పగలు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీ చేస్తూ సంత ఆదాయానికి గండి పడకుండా తన అభివృద్ధి మార్క్ చూపిస్తూ సింప్లిసిటీగా ఉంటూ ఎలాంటి ఆర్భాటాలు చేయకుండా సంత ఆదాయాన్ని పెంచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు మహిళా చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ పాలకవర్గ సభ్యులు సంబంధిత సిబ్బందితో సహకారంతో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు


భూపాలపల్లి/గణపురం మీడియా టుడే అక్టోబర్ 18



గణపురం మండలంలో అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , అక్టోబర్ 18 :



సద్దుల బతుకమ్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు తొమ్మిదో రోజు సాయంత్రం అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక ప్రతీకగా నిర్వహించుకునే ఈ బతుకమ్మ పండుగను 9 రోజుల పాటు కనుల పండుగగా జరుపుకుంటారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఆడవారు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేస్తారు. ఇందులో భాగంగా ఆదివారం రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను ఇంట్లో మహాలక్ష్మి దేవిగా పూజించారు. సాయంత్రం ఆడపడుచులంతా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మను ఊరేగింపుగా చెరువుల వద్దకు తీసుకువెళ్లి బతుకమ్మ ఆటపాటలతో మహిళలు అమ్మవారిని కొలుచుకొని సాగనంపుతారు. ఆదివారం రోజు తోటి బతుకమ్మ వేడుకలు పూర్తికానున్నాయి.

రవి నగర్ కళాకారులకు డప్పుల పంపిణీ



భూపాలపల్లి / మీడియా టుడే అక్టోబర్ 18

గణపురం మండలంలోని రవినగర్ గ్రామానికి చెందిన కళాకారులకు ఆదివారం డప్పులను అందజేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాలతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో కళాకారులకు పంపిణీ చేశారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే డప్పు కళను కొనసాగిస్తూ పండుగలు, సామాజిక కార్యక్రమాల్లో కళాకారులు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ సహాయం అందించినట్లు భాస్కర్ రావు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కళలను ప్రోత్సహించడంతో పాటు కళాకారులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డప్పు కళాకారులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కొడారి బాబు, పెంట రవీందర్, ఉడుత రవీందర్, పలకల విద్యాసాగర్‌రెడ్డి, కుక్కముడి లింగయ్య, వార్డు సభ్యులు చింతిరెడ్డి సమ్మిరెడ్డి, ఉల్లాల రాజు, పేరాల సంపత్‌రావు, జంగా రామ్మూర్తి, గోరంట్ల వెంకన్న, వెంకటరెడ్డి, మరిపెల్లి రాజు డప్పు కళాకారులు జక్కు రాజు, లంకదారి స్వామి, రవి, నాగరాజు, నరసయ్య, స్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జైస్వాల్ గార్డెన్స్‌లో వైభవంగా శ్రీ మైసమ్మ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 18



హైదరాబాద్.జైస్వాల్ గార్డెన్స్‌లోని శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ దేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం అమ్మవారు శ్రీ దుర్గాదేవి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈరోజుతో ఆలయంలో కుంకుమార్చన పూజలు ముగియడంతో, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఆలయ కమిటీ అధ్యక్షులు చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. ఇంద్రసేన్ యాదవ్, చైర్మన్ ఎన్. రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కె. దిలీప్ గౌడ్, కోశాధికారి పి. వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.అలాగే చీఫ్ సలహాదారులు జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఎ. రామగౌడ్, బి. మధుసూదన్ చారి, పి. శ్రీహరి చారి మరియు కమిటీ సభ్యులు పి. రామస్వామి, కె. ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణి తదితరులు పర్యవేక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో కాలనీవాసులు లక్ష్మయ్య గౌడ్, ఎ. సత్యనారాయణ, ఎన్. స్వామి గౌడ్, అంజయ్య గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కె. సత్యనారాయణ, రాజమల్లు, విజయ్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కె. శ్రీధర్, రాకేష్, నరేష్, రాంచందర్ రావు, సంతోష్ గుప్తా తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తీరొక్క పూలతో గౌరమ్మకు మహిళల ప్రత్యేక పూజలు

బతుకమ్మ పాటలతో మార్మోగిన పల్లెలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 18

సైదాపూర్ మండల కేంద్రంమలోని అన్ని జాగిరిపల్లి బీసీ కాలనీ గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి, ఆపై పసుపు గౌరమ్మను ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు యూవీ చేశారు. అనంతరం మహిళలు, యువతులు నూతన వస్త్రాలు ధరించి, బతుకమ్మలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ చెరువుల వద్దకు చేరుకున్నారు.?చెరువు కట్టల వద్ద బతుకమ్మలను మధ్యలో ఉంచి, వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలతో కోలాహలంగా ఆడిపాడారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకొని బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మహిళలు గౌరమ్మ తల్లిని వేడుకున్నారు.

బతుకమ్మ బండ వద్ద ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండల పరిధిలోని గాంధీనగర్, తోటపల్లి గ్రామాల మధ్య ఉన్న బతుకమ్మ బండ వద్ద మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసిన విద్యుత్ పోల్స్, ఐమాక్స్ లైట్లను ఆదివారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా బతుకమ్మ వేడుకల సమయంలో సరైన వెలుతురు లేక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో లైట్ల ఏర్పాటు జరగడం సంతోషంగా ఉందని రెండు గ్రామాల సర్పంచులు పోలు సంపత్, బంక లక్ష్మి తెలిపారు. అనంతరం మంత్రి బతుకమ్మ ఆడుతున్న మహిళల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. చెరువు పరిసరాలను పరిశీలించి, మహిళలు పాడిన బతుకమ్మ పాటలకు చప్పట్లు కొడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెండు గ్రామ పంచాయతీల పాలకవర్గ సభ్యులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

పూల పండుగకు మహిళల జేజేలు.. ఆటపాటలతో మారుమోగుతున్న పల్లెలు!

రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్చు.. ఆడపడుచుల ఆత్మీయతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా పూల పండుగ

మీడియా టుడే, ఏటూరునాగారం:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రకృతిని ఆరాధిస్తూ, రంగురంగుల పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. పల్లెపల్లెల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలాడుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ పల్లెల్లో పండుగ శోభను తీసుకొస్తోంది. ఎక్కడ చూసినా మహిళల సందడి, బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటోంది.

పూలతో పేర్చిన బతుకమ్మలు.. పల్లెల్లో పండుగ సందడి

బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు తెలంగాణ గ్రామాల్లో ప్రత్యేక సందడి కనిపిస్తుంది. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర ప్రకృతి సిద్ధమైన పూలను సేకరించి, వాటిని వరుసలుగా అందంగా పేర్చి బతుకమ్మలను తయారు చేయడం మహిళలకు ఎంతో ప్రత్యేకం. ఒక్కో పువ్వును ఎంతో శ్రద్ధగా పేర్చి, ఆకర్షణీయమైన ఆకృతుల్లో బతుకమ్మలను సిద్ధం చేస్తారు. అనంతరం మహిళలంతా ఒకచోట చేరి బతుకమ్మలను మధ్యలో ఉంచి వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలు పాడుతారు. చప్పట్లతో లయబద్ధంగా అడుగులు వేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటారు. చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు అందరూ కలిసి పండుగను జరుపుకోవడం గ్రామాల్లో ఐక్యతకు, పరస్పర అనుబంధాలకు నిదర్శనంగా నిలుస్తోంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక

బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే ప్రత్యేకమైన పండుగ. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం తెలంగాణ ఆడపడుచుల జీవన విధానంలో విడదీయలేని భాగంగా నిలిచింది. ప్రకృతిలో లభించే పూలను సేకరించి వాటితో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగలోని ప్రధాన విశిష్టత. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామంలోని మహిళలంతా ఒకచోట చేరి వేడుకల్లో పాల్గొనడం ద్వారా సామాజిక సంబంధాలు మరింత బలపడతాయి. ఒకరి సంతోషంలో మరొకరు భాగస్వాములవుతూ, సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగను జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిలోని ప్రత్యేకతను చాటిచెబుతోంది.

మహిళల ఆటపాటలతో కళకళలాడుతున్న పల్లెలు

బతుకమ్మ వేడుకల్లో మహిళల ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో మహిళల సందడి, సమూహంగా పాడే బతుకమ్మ పాటలు పండుగ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మారుస్తాయి. గ్రామాల్లోని వీధులు, ఆలయ ప్రాంగణాలు, బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సమూహాలుగా చేరి బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహిస్తారు. సంప్రదాయ పాటల ద్వారా తమ భావాలను వ్యక్తపరుస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు మహిళలకు మానసిక ఉల్లాసాన్ని అందించడమే కాకుండా గ్రామీణ జీవనంలో ఆత్మీయతను పెంపొందిస్తున్నాయి.

ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగ

ప్రకృతిలో సహజంగా లభించే పూలతో బతుకమ్మలను తయారు చేయడం ఈ పండుగలోని మరో ప్రత్యేకత. పూల అందం, ప్రకృతి వైవిధ్యం, మనిషికి ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని బతుకమ్మ పండుగ గుర్తుచేస్తుంది. ప్రకృతిని గౌరవించడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం వంటి సందేశాలను ఈ పండుగ అందిస్తుంది. సంప్రదాయ పద్ధతులను కొనసాగిస్తూ పర్యావరణానికి హాని కలగకుండా వేడుకలు నిర్వహించుకోవడం కూడా ముఖ్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు. సహజ వనరుల ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ప్రకృతిని కాపాడుకోవాలనే సందేశాన్ని భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తోంది.

భావితరాలకు సంప్రదాయాలను అందించాలి

ఆధునిక కాలంలోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో బతుకమ్మ పండుగ విశిష్టమైన పాత్ర పోషిస్తోంది. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను నేటి తరానికి పరిచయం చేయడం, బతుకమ్మ పాటల విశిష్టతను తెలియజేయడం, పండుగ వెనుక ఉన్న సాంస్కృతిక ప్రాధాన్యతను పిల్లలకు వివరించడం ద్వారా సంప్రదాయాలను భావితరాలకు అందించవచ్చు.ముఖ్యంగా యువత బతుకమ్మ వేడుకల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా తెలంగాణ సంస్కృతి పట్ల గౌరవం మరింత పెరుగుతుంది. గ్రామీణ సంప్రదాయాలను పరిరక్షిస్తూ, ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ పండుగలను జరుపుకోవడం సమాజానికి ఎంతో అవసరం.




ఆడపడుచుల ఆనందం.. తెలంగాణకు గర్వకారణం

తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పూల సౌందర్యం, మహిళల ఆటపాటలు, సంప్రదాయ గీతాలు, కుటుంబ సభ్యుల ఆత్మీయత కలగలిపిన ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతోంది. పల్లెల్లో పండుగ వాతావరణాన్ని తీసుకొస్తూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెబుతోంది. బతుకమ్మ పండుగ మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ అపురూపమైన సంప్రదాయం ఇలాగే వర్ధిల్లాలని, తెలంగాణ సంస్కృతి వైభవం మరింత విస్తరించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

అమెరికాలో అట్టహాసంగా వెటా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన వేడుకలు.. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి..

వెటా ఫౌండర్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియాటుడే అక్టోబర్ 18:

సాన్ రామన్, అమెరికా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు అమెరికాలోని సాన్ రామన్‌లో ఘనంగా జరిగాయి. విండిమియ్యార్ రాంచ్ మిడిల్ స్కూల్‌లో వెటా ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆఫ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. వెటా ఫౌండర్ చైర్మన్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విదేశీ గడ్డపై సైతం అదే సంప్రదాయబద్ధమైన ఉత్సాహంతో నిర్వహించడం విశేషం. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న మహిళలు, బతుకమ్మ పాటలు, ఆటపాటలతో కార్యక్రమ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు ప్రవాస తెలుగు ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్య అతిథిగా కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా వాటిని భావితరాలకు అందించేందుకు ప్రవాస తెలంగాణ మహిళలు చూపిస్తున్న ఆసక్తి, అభిమానం ప్రశంసనీయమని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతికి ఘనమైన వేదిక

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో స్థిరపడిన తెలంగాణ ప్రజలు తమ పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ స్వరాష్ట్రంతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెటా ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రవాస తెలంగాణ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయి. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగువారిని ఒక్కచోట చేర్చి, వారి మధ్య సాంస్కృతిక ఐక్యతను బలోపేతం చేయడంలో వెటా కీలక పాత్ర పోషిస్తోంది. బతుకమ్మ వంటి సంప్రదాయ పండుగల ద్వారా మహిళలకు ఆత్మీయ వేదికను కల్పించడంతో పాటు, తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే ప్రయత్నం చేస్తోంది.

మహిళల ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీక

వెటా ఫౌండర్ చైర్మన్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ మహిళల ఐక్యతను, సాంస్కృతిక వారసత్వంపై వారికున్న అభిమానాన్ని చాటిచెప్పాయి. పూల పండుగ బతుకమ్మను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, ఆనందాన్ని విదేశీ గడ్డపై ప్రతిబింబించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ముఖ్యంగా విదేశాల్లో పెరుగుతున్న తెలుగు యువతరానికి తమ మూలాలు, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను పరిచయం చేయడంలో ఈ వేడుకలు దోహదపడుతున్నాయి. సాన్ రామన్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు పూల పరిమళంతో, పాటల సందడితో, మహిళల ఉత్సాహంతో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని అమెరికాలో ఘనంగా చాటిచెప్పిన ఈ వేడుకలు ప్రవాస తెలుగు ప్రజలకు మధుర జ్ఞాపకంగా నిలిచాయి.

ఘనంగా ముగిసిన అడెల్లి గంగనీళ్ల జాతర

మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆభరణాలకు స్వాగతం

ఎస్పీ పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు.. అన్ని శాఖల సమన్వయంతో జాతర ప్రశాంతం







నిర్మల్ జిల్లా అడెల్లి మహా పోచమ్మ దేవస్థానం(మీడియా టుడే) అక్టోబర్

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవస్థానంలో రెండు రోజులపాటు నిర్వహించిన గంగనీళ్ల జాతర ప్రశాంతంగా ముగిసింది. జాతరలో భాగంగా శనివారం అమ్మవారి ఆభరణాలను బాజాభజంత్రీల నడుమ గోదావరి నదికి తీసుకెళ్లారు. ఆదివారం గోదావరి జలాలతో ఆభరణాలను శుద్ధి చేసి తిరిగి ఆలయానికి తీసుకువచ్చారు.

మంగళహారతులతో ఘన స్వాగతం

అడెల్లి నుంచి గోదావరి నసన్దికి వెళ్లే మార్గంలో యాకర్‌పల్లి, వంజర్, ప్యారమూర్, కదిలి, మాటేగాం, భన్సాపల్లి, కంజర్ గ్రామాల మీదుగా ఆభరణాల పాదయాత్ర సాగింది. తిరుగు ప్రయాణంలో ఆయా గ్రామాల ప్రజలు మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో అమ్మవారి ఆభరణాలకు ఘన స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి ఆలయానికి చేరుకున్న ఆభరణాలను అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు

జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలతోపాటు మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల జాతర ప్రాంతంలో ఉండి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏఎస్పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్‌తోపాటు పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. పోలీసు శాఖతోపాటు జాతర నిర్వహణలో భాగస్వాములైన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు కూడా సహకరించడంతో గంగనీళ్ల జాతర ప్రశాంతంగా ముగిసింది. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులకు ఆలయ ఈవో భూమయ్య కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గాభవాని అమ్మవారి పూజలో పాల్గొన్న అనిల్ కుమార్ యాదవ్



శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ అక్టోబర్ 18

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానికంగా కొలువుదీరిన దుర్గామాత మండపాలను సందర్శించి ,ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అర్చనలు కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. జగన్మాత అయిన దుర్గాదేవి కృపాకటాక్షాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు వర్ధిల్లాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో ఘనంగా వేడుకలు..

భారీ బతుకమ్మతో తరలివచ్చిన వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబం

కూకట్ పల్లి, అక్టోబర్ 18 (మీడియా టుడే ప్రతినిధి):



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు కూకట్‌పల్లిలో సందడిగా ప్రారంభమయ్యాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు తన కుటుంబ సభ్యులతో కలిసి భారీ బతుకమ్మను తీసుకుని కూకట్‌పల్లిలోని హనుమాన్ ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, దాని విశిష్టతను భావితరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో వేడుకల్లో పాల్గొంటున్నామని తెలిపారు.కూకట్‌పల్లి గ్రామంలో ఏటా అమావాస్యకు రెండు రోజుల ముందుగానే బతుకమ్మ సంబరాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. అప్పటి నుంచి ప్రతిరోజూ మహిళలు బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో ఆటపాటల మధ్య వేడుకలను నిర్వహిస్తారు. సద్దుల బతుకమ్మ రోజున గ్రామంలోని మహిళలు భారీ బతుకమ్మలతో ర్యాలీగా తరలివచ్చి, సామూహికంగా పాటలు పాడుతూ సంబరాలు జరుపుకుంటారు. అనంతరం మహిళలంతా కలిసి రంగదాముని చెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేయడంతో వేడుకలు ముగుస్తాయి. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం కూకట్‌పల్లిలో తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

యువమోర్చా మండల అధ్యక్షుడిగా తీగుల యాదగిరి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 18 (మీడియా టుడే):



జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తీగుల యాదగిరి ముదిరాజ్ బీజేపీ జగదేవ్‌పూర్ మండల యువమోర్చా అధ్యక్షుడిగా నియమితులయ్యారు.తన నియామకానికి సహకరించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా యువమోర్చా అధ్యక్షుడు నాగరాజు, మండల అధ్యక్షుడు దాసరి ఐలయ్యకు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యువత సమస్యల పరిష్కారానికి, ప్రజాసేవకు, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

మన కీ బాత్ కో-కన్వీనర్‌గా కొంతం సుధాకర్ ముదిరాజ్

జగదేవ్‌పూర్, అక్టోబర్ 18 (మీడియా టుడే):



జగదేవ్‌పూర్: సిద్దిపేట జిల్లా బీజేపీ మన కీ బాత్ ప్రోగ్రాం కో-కన్వీనర్‌గా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొంతం సుధాకర్ ముదిరాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తానని సుధాకర్ పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గరిడేపల్లి: అక్టోబర్ 18: మీడియా టుడే:

గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆధ్యంతం భావోద్వేగాలకు వేదికగా మారింది. కితవారిగూడెం గ్రామంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో సుమారు 27 ఏళ్ల తర్వాత కలుసుకున్న క్లాస్మేట్ ల సమ్మేళనంలో నవ్వులు... కన్నీళ్లు కలబోసుకున్నాయి. 1998-99 విద్యా సంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాటి తరగతి గదిలోని తీపి చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రయోజకులైన తోటి స్నేహితులను చూసి ఆనందపడ్డారు. అదే సందర్భంలో భౌతికంగా దూరమైన క్లాస్మేట్లను తలచుకుని భావోద్వేగం చెందారు. అంతేకాకుండా తమకు పాఠాలు నేర్పించి మృతి చెందిన ఉపాధ్యాయులకు కూడా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చదువు చెప్పిన గురువును, ఆడుకున్న బెంచీని మదికి తెచ్చుకున్నారు. ఒకప్పుడు తరగతి గదిలో అల్లరి చేసిన సహచర స్నేహితులతో ఇప్పుడు ఆనంద భాష్పాలతో కౌగిలించుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం హాజరైన ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకుంది. ఇందులో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా వివిధ రంగాల్లో వివిధ హోదాల్లో స్థిరపడిన వాడి నుండి, అదే ఊరిలో వ్యవసాయం చేసుకుంటున్న రైతు వరకు అందరూ ఉన్నారు. హోదాలు వేరైనా, అందరి కళ్లలో మాత్రం ఒకటే భావం మనం స్నేహితులమని. వారంతా ప్రస్తుతం ఏం చేస్తున్నారు ఎక్కడ ఉంటున్నారు వారి యొక్క కుటుంబ వివరాలు తెలియజేసుకున్నారు అనంతరం తమ నుండి దూరమైన సహచర విద్యార్థుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. తమ స్నేహితులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న ప్రస్తుత నిర్వహిస్తున్న వాట్సప్ గ్రూపులో తెలియజేయాలని కోరారు. స్నేహితులను ఆదుకునేందుకు తామంతా ముందుంటామని మూకుమ్మడిగా తీర్మానించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మరియు వివిధ అనారోగ్యాలతో గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్నేహితులను ఆదుకునేందుకు కొంత మొత్తాన్ని సేకరించి వారికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి అంజయ్య, పెండెం రాంబాబు ,వట్టికూటి అంజయ్య ,బత్తిని ఎల్లేశ్వర్ ,బత్తిని అంజయ్య ,బత్తిని పుల్లయ్య ,పాష ,సురేష , నాగేశ్వరరావు , వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి ,ఆనందబాబు , బానోతు శ్రీను,బొల్లెపల్లి శైలజ ,కనకదుర్గ ,రమాదేవి ,రమణ ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం.. గుంతలను తప్పించబోయి బోల్తా పడిన కారు

రహదారిపై గుంతలతో వాహనదారులకు ఇబ్బందులు.. ఒకరికి గాయాలు



గరిడేపల్లి, అక్టోబరు 18: మీడియా టుడే

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై ఏర్పడిన గుంతలను తప్పించబోయిన కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో కారును నడుపుతున్న కుమార్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. గరిడేపల్లి నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న కారు, పొనుగోడు గ్రామ శివారులోని పొనుగోడు నుంచి మర్రికుంట వెళ్లే మార్గంలో రహదారిపై ఏర్పడిన గుంతలను తప్పించబోయింది. ఈ క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ప్రమాదాన్ని గమనించిన వాహనదారులు వెంటనే స్పందించి కారులో ఉన్న కుమార్‌ను బయటకు తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

గుంతలమయంగా రహదారి

గరిడేపల్లి నుంచి సూర్యాపేటకు వెళ్లే రహదారి పలుచోట్ల గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారిపై గుంతలను పూడ్చాలని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వాహనదారుల పాలిట శాపంగా మారుతోందని విమర్శిస్తున్నారు.

తాత్కాలిక మరమ్మతులకే పరిమితం?

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పర్యటనలు ఉన్న సమయంలో మాత్రమే రహదారులకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, ఆ తర్వాత పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రహదారిపై గుంతల కారణంగా ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి, శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బంతిపూల రైతులకు కన్నీళ్లే మిగిలాయి!

గిట్టుబాటు ధర లేక అన్నదాతల విలవిల..

పెట్టుబడి కూడా దక్కని దుస్థితి

ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి



యాచారం, అక్టోబర్ 18(మీడియా టుడే):

మండలంలో బంతిపూల సాగు చేసిన రైతులు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఎంతో కష్టపడి పంటను సాగు చేసి చేతికి తెచ్చినప్పటికీ, మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంట సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడి పెట్టిన అన్నదాతలకు ప్రస్తుతం నష్టాలే మిగులుతున్నాయని వాపోతున్నారు.యాచారం మండలానికి చెందిన రైతు నడికుడి కృష్ణ తన రెండు ఎకరాల భూమిలో బంతిపూల తోటను సాగు చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులతో పాటు పంటను మార్కెట్‌కు తరలించేందుకు రవాణా ఛార్జీలు కూడా భారీగా ఖర్చయ్యాయని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చిన సమయంలో మార్కెట్‌లో ధరలు పూర్తిగా పడిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. పూలను విక్రయిస్తే కనీసం కూలీల ఖర్చులు, రవాణా ఛార్జీలు కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.పంట సాగు సమయంలో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి కష్టపడినా, మార్కెట్‌లో సరైన ధర లభించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటను సాగు చేసేందుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. పూల సాగుపై ఆధారపడిన రైతులకు మార్కెట్‌లో ధరల పతనం తీవ్ర నష్టాలను మిగులుస్తోంది.

ప్రభుత్వం ఆదుకోవాలి: నడుకుడి కృష్ణ

బంతిపూల సాగు చేసిన రైతుల కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే స్పందించాలని రైతు నడుకుడి కృష్ణ కోరుతున్నారు. మార్కెట్‌లో బంతిపూలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పూల రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి, మధ్యవర్తుల ప్రభావం తగ్గించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి సారించి ఆదుకోవాలని రైతు నడుకుడి కృష్ణ విజ్ఞప్తి చేస్తున్నారు.

రామాపురం గ్రామంలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



చిలుకూరు అక్టోబర్ 18 మీడియా టుడే

చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ సీతారాము చంద్ర స్వామి దేవాలయంలో గ్రామంలోని మహిళలంతా చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు జరిపారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజిస్తూ మహిళలు ఎంతో ఆనందంగా జరుపుకునే పూలమాల బతుకమ్మ రంగురంగుల పూలతో బతుకమ్మలు అందంగా పేర్చి పాటలు పాడుతూ పోలాటాలు ఆడుతూ మహిళలు ఈ పండుగను వైభవంగా జరుపుకుంటారు తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు ఆత్మీయతకు మన సాంప్రదాయాలకు గొప్పతనానికి బతుకమ్మ సంబరాలు నిదర్శనం మహిళలు పేర్చిన బతుకమ్మలను చెరువుల దగ్గరకు తీసుకువెళ్లి సామూహిక పాటలు పాడుతూ నిమజ్జనం చేయడం ఈ పండుగలో ప్రత్యేక ఆకర్షణ మన సంస్కృతి సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ మన సాంప్రదాయాలను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంట సంతోషాలు సిరిసంపదలు ఆయురారోగ్యాలు నింపాలని రామాపురం గ్రామంలోని మహిళలందరూ ఇష్ట దైవమైన దుర్గాదేవిని పూజిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, ఉపసర్పంచి పాయలి చంద్రకళ, వార్డు నెంబర్ గన్న కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నరసింహారావు, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ నిగడాల వీరయ్య, ఉపాధ్యక్షుడు వేమూరి కృష్ణయ్య, కమిటీ సభ్యులు, వేమూరు వెంకటేశ్వర్లు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ ఎడ్లపల్లి చిన్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు బడేటి వెంకయ్య, సభ్యులు వేమూరి వెంకటేశ్వర్లు, కట్టెకోల సీతయ్య గౌడ్, తేలూరి ఉపేందర్ అమ్మ వెంకటేశ్వర్లు, గ్రామ మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

ఎంపీడీవో గా పదోన్నతి పొందిన జోగు శ్రీనివాస్ రెడ్డికి ఘన సన్మానం

పదోన్నతి పొందిన తోటి విద్యార్థిని సన్మానించిన 1986 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు.

నాలుగు దశాబ్దాల నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న బాల్య మిత్రులు.




సమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, చిట్యాల అనంత రెడ్డి, మర్ల జనార్దన్ రెడ్డి, కిష్ట పాటి వెంకట రెడ్డి, మోర్తాల మట్టా రెడ్డి, కీతా రామ్ నాద్ , మన్నెం నర్సింహా రెడ్డి, తుమాటి శ్రీనివాస్ రెడ్డి, ముక్కా ధనేష్,పశ్యా సుధాకర్ రెడ్డి, గుర్రం కరుణాకర్ రెడ్డి, కొమ్మబోయిన సత్యనారాయణ, కామిశెట్టి రవి కుమార్, మోష, మీరా సాహెబ్, వెంకటేశ్వర్లు, నాగరాజు, శౌరెడ్డి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట / హుజూర్ నగర్, అక్టోబర్ 18. మీడియా టుడే :

హుజూర్ నగర్ మండలం వేపలసింగారం గ్రామంలో 1986వ సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మఠంపల్లి వి వి ఎచ్ యస్ లో 1986 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన తమ తోటి విద్యార్థి జోగు శ్రీనివాస్ రెడ్డి ఇటీవల పదోన్నతిపై తిరుమలగిరి సాగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు ఉద్యోగ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని పేర్కొంటూ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ ఒకచోట చేరి పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసు కున్నారు. నాటి ఉపాధ్యాయులు, తరగతి గదిలో జరిగిన సరదా సంఘటనలు, చిన్ననాటి స్నేహాలు, విద్యార్థి దశలోని అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. పదో తరగతి చదివి 40 ఏళ్లు గడిచినా నాటి స్నేహబంధాలు నేటికీ అదే ఆత్మీయతతో కొనసాగడం ఎంతో సంతోషకరమని పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగాలు, వృత్తులు, కుటుంబ బాధ్యతలతో ఎక్కడెక్కడ స్థిరపడినప్పటికీ బాల్య స్నేహితుల మధ్య అనుబంధం ఎప్పటికీ ప్రత్యేకమైనదని పేర్కొన్నారు. తమ తోటి విద్యార్థి జోగు శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదోన్నతులు సాధించాలని, ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనపై ఆత్మీయతను చూపుతూ సన్మానించిన 1986 బ్యాచ్ బాల్య మిత్రులందరికీ జోగు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు దశాబ్దాల నాటి స్నేహబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం పూర్వ విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ కార్యక్రమం లో

ఇందిరమ్మ ఇళ్లపై 'లంచాల' గ్రహణం

అర్హుల కడుపు కొట్టి లంచాల మూటలు కట్టుకుంటున్న అధికారులు, మధ్యవర్తులు



గరిడేపల్లి: అక్టోబర్ 18: మీడియా టుడే:

అధికారుల కక్కుర్తికి నిరుపేదల డబుల్ ప్లాన్ పక్కన పడాల్సిందేనా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్ల" పథకం క్షేత్రస్థాయిలో అక్రమార్కుల కక్కుర్తికి, అధికారుల లంచాల మేతకు బలైపోతోంది. పేదల సొంతింటి కల నెరవేర్చాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని తుంగలో తొక్కుతూ, క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు, మధ్యవర్తులు కుమ్మక్కై 'లంచాలిస్తేనే ఇల్లు.. లేదంటే మొండిచేయే' అంటూ బరితెగించి దందా సాగిస్తున్నారు. అర్హులైన నిరుపేదలను అన్యాయంగా పక్కనబెట్టి, కాసులు కురిపించిన వారికే ఇళ్లను కట్టబెడుతున్నారనే ఆరోపణలు గరిడేపల్లి మండలంలో తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి.

?ఒక్కో ఇంటికి రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు డిమాండ్ మండలంలోని పొనుగోడుతో పాటు పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పేరిట పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారని పొనుగోడు గ్రామ ఉపసర్పంచ్ జోగు అరవింద్‌రెడ్డి బహిరంగంగానే తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామాల్లో గూడు లేని నిరుపేదలు కొండంత ఆశతో ఎదురుచూస్తుంటే, వారి ప్రాధాన్యతను పక్కన పెట్టి, రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు ముట్టజెప్పిన వారికే పథకాన్ని వర్తింపజేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పేదల ఆకలి కేకలు పట్టని అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బిల్లుల మంజూరుకూ లంచాల 'కరెప్షన్ స్కీమ్'

కేవలం ఇళ్ల మంజూరుతోనే ఈ అవినీతి దందా ఆగడం లేదు. ఇల్లు మంజూరై నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చే బిల్లులు విడుదల కావాలన్నా 'కమిషన్' చెల్లించాల్సిందేనంటూ అధికారులు, మధ్యవర్తులు వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. నిర్మాణాలు పూర్తికాకముందే, ఉన్నతాధికారుల పేర్లు చెప్పి లంచాల కోసం ఒత్తిడి తేవడం అక్రమార్కుల దిగజారుడుతనానికి అద్దం పడుతోంది. ఉచితంగా ఇల్లు కట్టిస్తామన్న ప్రభుత్వ హామీని, అధికారులు తమ సొంత ఖజానా నింపుకునే మార్గంగా మార్చుకోవడం శోచనీయం.

సమగ్ర విచారణ జరపాలి.. లేదంటే మంత్రి దృష్టికి

ప్రజాధనాన్ని కబ్జా చేస్తూ, పేదల పొట్ట కొడుతున్న ఈ అక్రమ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే నిద్రమత్తు వదిలి స్పందించాలని అరవింద్‌రెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులపైనా, వసూళ్లకు పాల్పడుతున్న మధ్యవర్తులపైనా సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఈ నిగ్గు తేల్చేందుకు నేరుగా సంబంధిత మంత్రి దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకత పాటించి, అర్హులైన నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

ఎండిపోతున్న పంటలు.. ఆందోళనలో అన్నదాతలు!

జూరాల ఆయకట్టులో పంట నష్టంపై ఎల్లేని సుధాకర్‌రావు పరిశీలన

నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలి - ప్రభుత్వానికి డిమాండ్

చిన్నంబావి, మీడియా టుడే అక్టోబర్ 18

రైతు కష్టానికి ఫలితం దక్కాల్సిన సమయంలో పంటలు ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆందోళనచెందుతు న్నారు. జూరాల ఆయకట్టు పరిధిలో సాగు చేసిన మొక్కజొన్న, మినుము పంటలు ఎండిపోతున్న పరిస్థితిని బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు పరిశీలించారు. పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.

పంటలు ఎండిపోతుంటే రైతుల పరిస్థితి ఏమిటి?

రైతులు అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి ఎంతో ఆశతో సాగు చేసినపంటలు ఎండిపోతుండటంతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందనిఈసందర్భంగా చర్చకు వచ్చింది. పంటల సాగు కోసం చేసిన ఖర్చులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేకపోతే రైతులపై ఆర్థిక భారం మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులనుఈకష్టకాలంలో ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలి

జూరాల ఆయకట్టు పరిధిలోఎండిపోతున్న పంటలపై అధికారులు తక్షణమేస్పందించాలని ఎల్లేని సుధాకర్ డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేయాలని కోరారు. అర్హులైన రైతులకు ఆలస్యంచేయకుండాపంటనష్టపరిహారం అందించి, వారిని ఆర్థికంగాఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులకు అండగా నిలవాలి

పంట నష్టంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు భరోసా కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అధికారులు



క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా బతుకమ్మ, బోనాల వేడుకలు



మహబూబ్ నగర్, అక్టోబర్18(మీడియా టుడే)

దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి.మహిళలు సందుల నుండి రంగు రంగుల పూలు సేకరించి అందంగా బతుకమ్మను పేర్చి తయారు చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలు అమ్మవారికి మట్టి పాత్రలపై నైవేద్యం తయారు చేసి సమర్పించారు. రంగురంగుల దుస్తులు ధరించి మహిళలు బోనం ఎత్తుకొని అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, కోలాటం ప్రదర్శనలతో అమ్మవారికి సమర్పించారు. పురోహితులు ఆదిత్య ఆధ్వర్యంలో ఉపేందర్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమకు తోచిన విధంగా పిండి వంటకాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ భగవంత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పటేల్ కుంటలోకి మురుగునీరు రాకుండా శాశ్వత చర్యలు

- నిలిచిపోయిన సివరేజ్ డైవర్షన్ పనులు వెంటనే పూర్తి చేయాలి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- రూ.1.80 కోట్లతో పనులు.. నాలుగేళ్లుగా జాప్యం



మీడియా టుడే,నాచారం, అక్టోబర్ 18: పటేల్ కుంట చెరువులోకి మురుగునీరు చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. రూ.1.80 కోట్ల వ్యయంతో చేపట్టిన సివరేజ్ డైవర్షన్ పనులు 95 శాతం పూర్తయినా, కీలక పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో సమస్య కొనసాగుతోందని పేర్కొన్నారు.

మురుగునీటి మళ్లింపునకు చర్యలు

ఇటీవల చెరువులోకి వస్తున్న మురుగునీటిని తాత్కాలికంగా డైవర్షన్ లైన్‌లోకి మళ్లించారు. చెరువును సందర్శించిన ఎమ్మెల్యే పనుల పురోగతిని పరిశీలించి, మిగిలిన పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

శుద్ధి చేసిన నీటినే చెరువులోకి

పటేల్ కుంట వద్ద ఉన్న 2.5 ఎంఎల్‌డీ సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం ద్వారా శుద్ధి చేసిన నీటినే చెరువులోకి పంపించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

త్వరలో చెరువు సుందరీకరణ

హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు పూర్తయిన అనంతరం పటేల్ కుంటను కూడా అభివృద్ధి చేసి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవి అమ్మవారు ఆశీస్సులు అందరిపై ఉండాలి

సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం, అక్టోబర్ 18. మీడియా టుడే:

దేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. నడిగూడెం మండల కేంద్రంలోమహాకాళి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ను ఎస్ఐ తేజస్విని తో కలిసి ప్రారంభించారు. ఈ గ్రామ ప్రశాంతంగా ఉండాలని దేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న మహంకాళి యూత్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా మనీషా ప్రదీప్,కమిటీ సభ్యులు నక్క సాయి, నక్క సందీప్, బొమ్మనమైన చందు, తుంగం మల్లికార్జున్, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

రాజాపేట మండలం నుంచి బిజెపిలో 50 మంది చేరిక

ఆలేరు ఆర్సీ, అక్టోబరు18/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం భారతీయ జనత పార్టి మండల శాఖ అధ్యక్షులు మేకల రమేశ్ మరియు శక్తి కేంద్ర ఇంచార్జి బర్మ శ్రీశైలం ఆధ్వర్యంలో పారుపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున నరేంద్ర మోడి మీద జరగతున్న కుట్రలను తిప్పికొట్టాలని వారికి మరింత బలం చేకూర్చాలని ఉద్దేశంతో దేశం కోసం ధర్మం కోసం పనిచేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలను తమ వంతుగా ప్రతి గడపకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఆదివారం రోజు భారతీయ జనతా పార్టి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ సమక్షంలో సుమారు 50మంది యువకులు భారతీయ జనతా పార్టిలో జాయిన్ కావడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో రాజాపేట సర్పంచ్ కోయ మధు,పారుపల్లి నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ శాఖ అధ్యక్షులు కొజ్జిగ బాలరాజు, మాజి మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు,ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు దాచేపల్లి శ్రీనివాస్,పారుపల్లి ఉపసర్పంచ్ బుడిగే కర్ణాకర్ బూత్ అధ్యక్షులు కడారి కృష్ణ , బొమ్మగాని రవికుమార్ గౌడ్, వార్డు మెంబెర్ గౌర మధు, అదేవిధంగా గ్రామ శాఖ యువ మోర్చా అధ్యక్షులు ఎన్నుకోబడిన గౌర మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ : సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల అక్టోబర్ 18 (మీడియా టుడే-:)



మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామం లో. శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మంటపం వద్ద ఏర్పాటు చేసిన. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా. ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రత్యేకంగా నిలిచే పండుగ బతుకమ్మ అని ప్రకృతిని పూజిస్తూ పూలను దేవతగా కొలుస్తూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతి ఐక్యత సంతోషాలకు ప్రతీకనే ప్రకృతిని ఆరాధించే పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయులకు ఆనందానికి ప్రత్యేక బతుకమ్మ .పూలతో బతుకమ్మ పేర్చి సాంప్రదాయాన్ని. కొనసాగిస్తూ. సాంప్రదాయ నృత్యాలతో సాంప్రదాయ పాటలు పాడుతూ అత్యంత భక్తి శ్రద్ధలతో. మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడటం. సంతోషదాయకమని అలాగే తమ గ్రామంలో సుమారుగా 70 నుంచి 80 సంవత్సరాల క్రితం బతుకమ్మలు ఆడటం ఆనవాయితీ అని అలాగే తమ కుటుంబం సుమారుగా 45 సంవత్సరాలుగా ఈ బతుకమ్మలను క్రమం తప్పకుండా ఆడటం. తమ ఇంటి ఆడపడుచులు ప్రత్యేకంగా ఈ బతుకమ్మ పండుగ లో. పాల్గొనడం విశేషమని. అలాగే ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో. గ్రామంలో బతుకమ్మ లాడే మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రత్యేకమైన లైటింగ్ ఏర్పాటు చేసి. పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి. వాటర్ సౌకర్యం కల్పించి. బతుకమ్మలు ఆడే వద్ద గ్రీన్ మ్యాట్లని ఏర్పాటు చేసి అలాగే నిమజ్జనం చేసే కోనేరు వద్ద కూడా ప్రత్యేక లైటింగ్ తో పాటు పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి భారీకేట్లను ఏర్పాటు చేశామని అన్నారు.

బతుకమ్మ పండుగ వేళ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం!

పోచమ్మవాడ శాంతినగర్ కాలనీలో వెలగని మున్సిపల్ లైట్లు!

పండుగ వేళ మహిళలకు చీకట్లలోనే బతుకమ్మ ఆడాల్సిన పరిస్థితి!

ఆలేరు ఆర్సీ, అక్టోబరు18/మీడియా టుడే:



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేళ ఆలేరు మున్సిపల్ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఆలేరు పట్టణంలోని పోచమ్మవాడ శాంతినగర్ కాలనీలో బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన లైట్లు వెలగకపోవడంతో కాలనీవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటుంటే, మరోవైపు కనీసం విద్యుత్ దీపాల ఏర్పాట్లను సక్రమంగా పర్యవేక్షించకపోవడం మున్సిపల్ అధికారుల పనితీరుకు అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. పండుగల సమయంలో కనీస సౌకర్యాలు కల్పించలేని మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.

ఆనందోత్సాహాలతో సద్దుల బతుకమ్మ ఆడిన మహిళలు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు18/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజు సద్దుల బతుకమ్మ పండుగను మండల కేంద్రంలోని వీర్ల చెరువు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాటులో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని ఒకేసీ పూవ్వేసి చందమామ ఒకజామాయే చందమామ అంటూ పాటలు పాడుతూ చప్పట్లు కొట్టుతూ ఘనంగా బతు కమ్మ పండుగను జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మలో వదిలి పెట్టి వాయనాలు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ బతుకమ్మ పండుగలో మండల బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు సోలింపురం అరుణ,మహిళలు రుక్మిణి, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

సొంత డబ్బులతో బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కౌన్సిలర్ రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం : కౌన్సిలర్ రాయుడి కీర్తి దుష్యంత్ రెడ్డి



వరంగల్ /నర్సంపేట, అక్టోబర్ 18, మీడియా టుడే:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని 9వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి, దుష్యంత్ రెడ్డి దంపతులు తమ సొంత ఖర్చులతో వార్డులోని మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. దీంతో 9వ వార్డు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో సమానమని అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లవేళలా, అన్ని కష్టసుఖాలలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 9వ వార్డు మహిళలు, ప్రజలు మాట్లాడుతూ రాయిడి కీర్తి, దుష్యంత్ రెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమను సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరిస్తూ, కష్టాల్లో తోడుగా నిలుస్తున్నరని కీర్తి, దుష్యంత్ రెడ్డిలు ఆయురారోగ్యాలతో ఉండాలని వార్డు ప్రజలు మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ నాడెం స్వరూప నగేష్, సీనియర్ నాయకులు దండు రాజు, గోడిశాల గిరినాథ్, మొద్దు వేణు, కేసరి సురేందర్, నూనె మల్లయ్య, తోట రమేష్, కమలాకర చారి, కొలువుల ప్రవీణ్, ఈరెల్లి రాజు, బండారి సంతోష్, నడెం కర్ణాకర్, పెరుగు లక్ష్మణ్, శ్రీనివాస్, పెరుమాండ్ల శంకర్, జగన్ నాయక్, గోడిశాల అనిల్, బత్తిని వంశీ, ఇప్ప గణేష్, మహేష్ పెరుమాండ్ల, శ్రీకుమార్ ముత్యం, బాచి, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుంట్లూరులో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు

జె. నరేందర్ । రంగారెడ్డి జిల్లా ప్రతినిధి



హయతనగర్ మండలం కుంట్లూరు గ్రామంలో , అక్టోబర్ 18 (మీడియా టుడే): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కుంట్లూరు ప్రభుత్వ పాఠశాల మైదానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద అంబర్‌పేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల కోలాహలం, సంప్రదాయ బతుకమ్మ పాటలతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్‌రెడ్డి అభిలాష్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. వారి రాకతో వేడుకలకు మరింత ప్రత్యేకత చేకూరింది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ప్రజల మధ్య సోదరభావం, ఐక్యతను పెంపొందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు. గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ సంబరాలు కుంట్లూరులో పండుగ శోభను నింపాయి. ఈ కార్యక్రమంలో మహిళలు, స్థానిక ప్రజలు, నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 18

కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టాస్క్ ముఖ్య నిర్వహణాధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవి రూపంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం వెల్లివిరియాలని, దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కలిమిచర్ల గోపాల్, కార్యదర్శి రాజు, కమిటీ సభ్యులు శ్రీధర్, శేఖర్, ముత్యాలు, శ్రీను, రమేష్ బీచని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

పూల పండుగకు మహిళల జేజేలు.. ఆటపాటలతో మారుమోగుతున్న పల్లెలు!

రంగురంగుల పూలతో బతుకమ్మల ఆడపడుచుల ఆత్మీయతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా పూల పండుగ



మీడియా టుడే, ఏటూరునాగారం: మండలంలో 13వ వార్డు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మహిళల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ప్రకృతిని ఆరాధిస్తూ, రంగురంగుల పూలను పూజిస్తూ జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. పల్లెపల్లెల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలాడుతూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పే బతుకమ్మ పండుగ పల్లెల్లో పండుగ శోభను తీసుకొస్తోంది. ఎక్కడ చూసినా మహిళల సందడి, బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటోంది.

పూలతో పేర్చిన బతుకమ్మలు.. పల్లెల్లో పండుగ సందడి

బతుకమ్మ పండుగ వచ్చిందంటే చాలు తెలంగాణ గ్రామాల్లో ప్రత్యేక సందడి కనిపిస్తుంది. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర ప్రకృతి సిద్ధమైన పూలను

సుందరగిరిలో ఘనంగా బతుకమ్మ తల్లి విగ్రహావిష్కరణ

హైమాస్ట్ లైట్ల ప్రారంభోత్సవం..

మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి..



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 18 :

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేళ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం ఒక అద్భుతమైన ఘట్టానికి వేదికైంది.గ్రామ ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయి.సుందరగిరి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో దాతల ఉదార సహాయ సహకారాలతో ఊర చెరువు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డిలు హాజరై వైభవంగా ఆవిష్కరించారు. మహిళలు బతుకమ్మ ఆడే చెరువు వద్ద వెలుగులతో నింపేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను కూడా ఇదే శుభసందర్భంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మన గ్రామ సంస్కృతిని కాపాడుకుంటూ,అందరి సహకారంతో ఈ విశేష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి అన్ని రకాలుగా సహకరించి,పెద్ద ఎత్తున తరలివచ్చి,విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో పాలకవర్గము ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేయడంతో మహిళలు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,గ్రామ వార్డు సభ్యులుగిరబోయిన రవీందర్,శ్రీమూర్తి శ్రీనివాస్ ,పెసరు ప్రమీల శ్రీనివాస్,పెసరు రాధాకృష్ణ, మంతెన ప్రియాంక మహేందర్,కావాటి మంజుల అనిల్,విరాళాలు అందించిన దాతలు,వివిధ సంఘాల నాయకులు,ముఖ్యంగా మహిళలు,గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మహమ్మదాపూర్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు!

రంగురంగుల పూలతో బతుకమ్మల పేర్చు.. ఆటపాటలతో మహిళల సందడి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన ఆడపడుచులు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.

పూలతో పేర్చిన బతుకమ్మలు.. కనువిందు చేసిన రంగులు

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలను సేకరించి అందంగా బతుకమ్మలను పేర్చారు. ఒక్కో పువ్వును జాగ్రత్తగా అమర్చి, వివిధ రంగులతో ఆకర్షణీయంగా బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం వాటిని ఒకచోట చేర్చి పూజలు నిర్వహిస్తూ సంప్రదాయ బతుకమ్మ పాటలను ఆలపించారు. మహిళల కోలాటాలు, ఆటపాటలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక

బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రకృతిని పూజిస్తూ, పూలను ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ మహిళల మధ్య ఆత్మీయతను పెంపొందించడమే కాకుండా కుటుంబాలు, గ్రామాల మధ్య ఐక్యతను చాటిచెబుతుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి తెలియజేస్తోంది. మహమ్మదపూర్ గ్రామంలో మహిళలు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తూ పండుగ ప్రాముఖ్యతను చాటిచెప్పారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటూ బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. రంగురంగుల



పూలతో అలంకరించిన బతుకమ్మలు, మహిళల సంప్రదాయ వస్త్రధారణ, బతుకమ్మ పాటలు గ్రామంలో పండుగ శోభను మరింత పెంచాయి.

మహిళల ఐక్యతకు నిదర్శనం

బతుకమ్మ వేడుకలు మహిళల ఐక్యతకు, పరస్పర ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలుస్తాయి. రోజువారీ పనుల్లో నిమగ్నమయ్యే మహిళలు పండుగ సందర్భంగా ఒకచోట చేరి తమ సంతోషాలను పంచుకుంటారు. సంప్రదాయ పాటలను ఆలపిస్తూ, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటారు. ఈ విధంగా పండుగ మహిళల మధ్య స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది.

భావితరాలకు సంప్రదాయాలను అందించాలి

ప్రస్తుత ఆధునిక కాలంలోనూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. బతుకమ్మ పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేస్తూ, సంప్రదాయ పాటలు, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉంది. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చడం ద్వారా ప్రకృతిపై ప్రేమను, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను కూడా ఈ పండుగ చాటిచెబుతుంది. మహమ్మదపూర్ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని మరోసారి చాటిచెప్పాయి. మహిళల ఆటపాటలు, పూల బతుకమ్మల అందాలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు పలువురు ఆకాంక్షించారు.

విలువలతో జీవించడమే ఆదర్శం

విద్యార్థులకు మాజీ ప్రధానోపాధ్యాయుడు కస్తూరి రాములు హితవు

చిలుకూరు,అక్టోబర్18(మీడియా టుడే):



ప్రతి ఒక్కరూ జీవితంలో విలువలకు ప్రాధాన్యమిస్తూ, ఆత్మగౌరవంతో జీవించాలని పాలే అన్నారం మాజీ ప్రధానోపాధ్యాయుడు కస్తూరి రాము లు పిలుపునిచ్చారు. చేస్తున్న పని, ఉద్యోగ స్థాయిని బట్టి ఇతరులతో పోల్చుకుంటూ ఆత్మన్యూనతకు గురికావద్దని, కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.ఆదివారం పాలే అన్నారంలో 2008--09 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో గురువుల పట్ల గౌరవం తగ్గడం శుభపరిణామం కాదన్నారు.16 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి సందడి చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. నాటి గురువులు నేర్పిన విలువలు, క్రమశిక్షణ తమ జీవితాలకు మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు. తాము ఉన్నత చదువులు చదవకపోయినా, తమ పిల్లలకు మంచి విద్య అందిస్తూ విలువలు, క్రమశిక్షణతో పెంచుతున్నామని పేర్కొన్నారు. గురువుల బోధనలు ఆత్మస్థైర్యాన్ని నింపాయని, కుటుంబ జీవితంలోనూ విలువలను పాటిస్తూ ఆదర్శంగా జీవిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. హనుమంతరావు, చిగురుపాటి వెంకటేశ్వర్లు, బి. సుశీలబాయి, రవికుమార్, నాగేశ్వరరావు, విజయ్ కుమార్, మండవ మధుతో పాటు పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపూర్ లో బతుకమ్మ ఘాట్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక - మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే , అక్టోబర్ 18

చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బతుకమ్మ ఘాట్ ను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ అంటే కేవలం పూల పండుగ కాదు, ఇది మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. తెలంగాణ ఆడబిడ్డల ఐక్యతకు, మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దం బతుకమ్మ అని అన్నారు. తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను ఆడి పాడుతారు. ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ" అని అన్నారు.ఎల్ నినో, వర్షాలు, ఆరుతడి వ్యవసాయం, వాతావరణం గురించి మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షాలు కొద్దిగా తగ్గే అవకాశం ఉంది. రైతులు వర్షాలపై ఆధారపడకుండా జాగ్రత్తగా ఉండాలి. నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలి. ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి"లి అని సూచించారు.రైతులు వరి పంటనే కాకుండా ఆరుతడి పంటలు వేయాలి. ఆరుతడి పంటలకు తక్కువ నీరు సరిపోతుంది, ఎక్కువ లాభం వస్తుంది. ఎల్ నినో ఉన్నా కూడా ఆరుతడి పంటల వల్ల నష్టం ఉండదు. ప్రభుత్వం ఆరుతడి పంటల రైతులకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు.

దీపావళికి ప్రతి గ్రామానికి హైమాక్స్ లైట్లు - మంత్రి పొమీ

దీపావళి పండుగ నాటికి మండలంలోని ప్రతి గ్రామానికి హైమాక్స్ లైట్లు మంజూరు చేస్తాం. గ్రామాల్లో రాత్రి వేళల్లో చీకటి ఉండకుండా, ప్రజల భద్రత కోసం, పండుగ వెలుగుల కోసం ప్రతి గ్రామానికి హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తాం"లి అని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందె సురేష్, చిగురు మామిడిసింగిల్ విండో చైర్మన్ చిట్టి మల్ల రవీందర్, ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

దసరా ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు మొండిచేయి!

ఇల్లెందు టౌన్, మీడియా టుడే:



ఇల్లందు పట్టణంలో ఏళ్లుగా దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక నృత్య కళాకారులు ప్రదర్శనలు ఇవ్వడం సంప్రదాయంగా వస్తున్నప్పటికీ, ఈసారి వారికి అవకాశం కల్పించకపోవడంపై 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నృత్య కళను నమ్ముకొని సాధన చేస్తూ, తమ ప్రతిభతో ప్రజలను అలరిస్తున్న స్థానిక కళాకారులకు దసరా ఉత్సవాల్లో అవకాశం కల్పించకపోవడం విచారకరమన్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని ఈసారి ఎందుకు పక్కనపెట్టారో సంబంధిత అధికారులు, ఉత్సవ నిర్వాహకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

స్థానిక కళాకారులంటే ఎందుకింత నిర్లక్ష్యం?

దసరా వంటి ప్రధాన పండుగల్లో స్థానిక కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని దండు సారయ్య పేర్కొన్నారు. కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం కోరుతున్నారని, వారికి వేదిక కల్పించడం ఎవరో చేసే ఉపకారం కాదని స్పష్టం చేశారు. స్థానికంగా ప్రతిభవంతులైన కళాకారులు ఉన్నప్పటికీ వారికి అవకాశం కల్పించకపోవడం వారి కళా నైపుణ్యాన్ని గుర్తించనట్లేనని అన్నారు. పండుగ వేడుకల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వకపోతే వారిని ప్రోత్సహించేదెవరు? వారి ప్రతిభకు గుర్తింపు లభించేదెలా? అని ప్రశ్నించారు.అధికారులు స్పందించి న్యాయం చేయాలి. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, మున్సిపల్ కమిషనర్ సందీప్ ఈ విషయంపై తక్షణమే స్పందించాలని దండు సారయ్య కోరారు. దసరా ఉత్సవాల్లో స్థానిక నృత్య కళాకారులకు ప్రదర్శనలు ఇచ్చే అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులు, నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని యథావిధిగా కొనసాగిస్తూ స్థానిక కళాకారుల ప్రతిభకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.స్థానిక కళాకారులను విస్మరించి ఉత్సవాలు నిర్వహించడం సరికాదని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ దసరా వేడుకల్లో భాగస్వాములను చేయాలని దండు సారయ్య స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించి స్థానిక నృత్య కళాకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సమ్మె శిబిరంలో సద్దుల బతుకమ్మ..

ఎన్‌హెచ్‌ఎం మహిళా ఉద్యోగుల నిరసన!

చాలీచాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారింది

ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.. వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మా సమస్యలను పరిష్కరించాలి: ఎన్‌హెచ్‌ఎం మండల జేపీసీ కార్యదర్శి ఎం. సుమలత

ములుగు జిల్లా మీడియా టుడే ప్రతినిధి, అక్టోబర్ 18, ఏటూరునాగారం:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులు చేపట్టిన సమ్మెలో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద మహిళా ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను సమ్మె శిబిరంలోనే నిర్వహిస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పూలతో బతుకమ్మలను పేర్చి నిరసన కార్యక్రమంలో పాల్గొంటూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం మండల జేపీసీ కార్యదర్శి ఎం. సుమలత మాట్లాడుతూ.. నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ ఉద్యోగాలకు తగిన గుర్తింపు, భద్రత, ఆర్థిక భరోసా లభించడం లేదని పేర్కొన్నారు.

17 వేల మంది ఉద్యోగుల సమ్మె

తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెను ఉధృతం చేశారని సుమలత తెలిపారు. ఈ నెల 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు సమ్మెకు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి తమ సమస్యల తీవ్రతను తెలియజేసి, డిమాండ్లను పరిష్కరించుకునే ఉద్దేశంతో ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొంటున్నారని వివరించారు. ప్రభుత్వాలు మారుతున్నా, ముఖ్యమంత్రులు మారుతున్నా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల బతుకులు మాత్రం మారడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఉద్యోగులకు కనీస ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. తక్కువ వేతనాలతో కుటుంబ అవసరాలను తీర్చుకోవడం కష్టంగా మారిందని తెలిపారు.

సమ్మె శిబిరంలోనే సద్దుల బతుకమ్మ

తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రత్యేకమైన సద్దుల బతుకమ్మ పండుగను సైతం ఎన్‌హెచ్‌ఎం మహిళా ఉద్యోగులు సమ్మె శిబిరంలోనే నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది. ఒకవైపు తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ బతుకమ్మ వేడుకలు జరుపుకుంటూనే, మరోవైపు తమ హక్కుల సాధన కోసం నిరసన కొనసాగించారు.పూలతో బతుకమ్మలను పేర్చి పండుగను నిర్వహించిన మహిళా ఉద్యోగులు.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పండుగ రోజుల్లోనూ కుటుంబాలకు దూరంగా సమ్మె శిబిరంలో గడపాల్సి రావడం తమ పరిస్థితికి అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్ని క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని సుమలత డిమాండ్ చేశారు. ఉద్యోగుల వేతనాలను పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. మహిళా ఉద్యోగులు కుటుంబ బాధ్యతలతో



పాటు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించాలి

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్థం చేసుకుని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సుమలత విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, అన్ని క్యాడర్ల ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, అప్పుడే తమకు న్యాయం జరుగుతుందని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు.

చప్పల్ బజార్‌లో అంగరంగ వైభవంగా అమ్మవారి దర్శనం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 18

కాచిగూడ చప్పల్ బజార్‌లో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు దర్శించుకున్నారు. ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోత రోహిత్, బర్కత్‌పురా డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కైరంకొండ శ్రీకాంత్ శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశ్లేష్, కిషోర్ యాదవ్, మధుసూదన్, కళ్యాణ్, రోహన్, సాయి కృష్ణ, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బిజెపి సీనియర్ నాయకులు సతీష్ సందర్శించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. దేవి నవరాత్రులలో అమ్మవారు స్కందమాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముంబైకి చెందిన సుప్రసిద్ధ విగ్రహ శిల్పి 'కేపీ ఆర్ట్స్' కునాల్ పాటిల్ ఈ అమ్మవారి విగ్రహాన్ని అత్యంత అద్భుతంగా, శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





రూ.10,000 వేలు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 18:

రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బాణాల గోపాల్ కుమారుడు రోహిత్ ఆదివారం రోజు రామన్నపేట శివారులో బైక్ యాక్సిడెంట్ జరిగి పరిస్థితి విషమంగా ఉన్నందున వారిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 10000(పదివేల రూపాయలు) అందజేసిన ఇంద్రపాలనగరం సర్పంచ్ గర్దాస్ విక్రమ్

ఖమ్మం మామిళ్లగూడెం రామాలయం
సెంటర్లో బతుకమ్మ సంబరాలు..



రావుల శ్రీనివాస్ మీడియా టుడే అక్టోబర్ 18:

ఖమ్మం మామిళ్లగూడెం రామాలయం సెంటర్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపినారు. బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ కాదు, ఇది తెలంగాణ మట్టి నుంచి పుట్టిన ఒక జీవనతత్వం. మనందరికీ పక్కతిని ఎలా ప్రేమించాలని, మన సంస్కృతిని గర్వంగా ఎలా ముందుకు తీసుకెళ్లాలి పరిరక్షించుకోవాలని ప్రపంచానికి తెలియజేసే పండుగ అనే విషయాన్ని చెబుతుంది. ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడటం ఒక సందేశంగా చెప్పే ఏకైక పండుగ భారతదేశంలో బతుకమ్మ పండుగ. వర్షాలు సమృద్ధిగా కురిస్తే పూలు వికసిస్తాయి అలాంటి సమయంలో ఈ పండుగ వస్తుంది . ఈ పండుగ తంగేడు, గునుగు, బంతి, చేయమంతి మొదలైన పూలతో రంగుల ప్రపంచాన్ని మన కళ్ళ ముందు ఆవిష్కరింప చేస్తుంది. తెలంగాణ వ్యాపితంగా ఈ పువ్వులు ఉంటాయి. తల్లులు, అక్కలు, చెల్లెలు ఈ పూలని పేర్చి పక్కతి ఇచ్చింది కాబట్టి తిరిగి పక్కతికి ఇవ్వాలి అనే సందేశాన్ని ఈ పండగ తెలియజేస్తుంది.ఈనాటి బతుకమ్మ వేడుకలను ఖమ్మం 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు మలిశెట్టి నితిన్ కుమార్ తదితర పెద్దలు ఈ సంబరాల్ని ఘనంగా నిర్వహించారు.

అచ్చంపేటకు విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం మంజూరు

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగుల అభినందనలు

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 18) :



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేయించినందుకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ని విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు డివిజనల్ కార్యాలయం మంజూరు కావడం ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యాలయం అందుబాటులోకి రావడం ద్వారా విద్యుత్ శాఖ పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారంలో సౌలభ్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డివిజనల్ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ సంబరాలు..

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే అక్టోబర్18:

పాలకుర్తి మండలం దర్దేపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, పాటలు పాడుతూ పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరితో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ మన సంస్కృతికి గర్వకారణమని, ఇలాంటి పండుగలు మన సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.దర్దేపల్లి గ్రామంలో మహిళలతో కలిసి సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో గ్రామ మహిళలు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు.

బతుకమ్మ సంబరాలు

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 18:

రాయికల్ మండలం దావనపల్లి గ్రామంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో...ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగ సందర్భంగా ప్రత్యేక బస్సుల పేరుతో అదనపు చార్జీలతో ఆర్టీసీ దోపిడి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 18): దసరా పండుగ సందర్భంగా స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణపు చార్జీల పైన ఆర్టీసీ దోపిడీ చేస్తూ ప్రజలను మరింత ఆర్థిక ఇబ్బందుల్లో నేడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బస్ డిపో దగ్గర డిపో మేనేజర్ యాదయ్య కి వినతిపత్రం సమర్పించారు. సమస్యలను డిపో మేనేజర్ కు వివరించారు. అదనపు బస్సు చార్జీల పేరుతో దోపిడీ అరికట్టాలని డిపో మేనేజర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగ దసరా పండుగ సందర్భంగా అదనపు చార్జీల పేరుతో ఆర్టీసీ దోపిడీ చేస్తుందని దీనివల్ల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ పట్టణాల నుంచి పల్లెలకు పండుగల పేరుతో వస్తున్నారని, వారిని ఆసరాగా చేసుకొని మరింత ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల పైన 50 శాతం అదనపు భారం విధిస్తూ ప్రయాణికుల జేబులు ఖాళీ చేస్తుందని ఆయన అన్నారు. సాధారణ రోజుల్లో నాగర్ కర్నూల్ నుంచి హైదరాబాద్కు 200 రూపాయల ఛార్జి వసూలు చేస్తుండగా దసరా పండుగ పేరుతో ఆ చార్జిని అమాంతం ?80 పెంచి ప్రయాణికులపై నిలువు దోపిడీ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మరొకవైపు ప్రీ బస్సు పేరుతో మహిళలకు రాయితీని కల్పిస్తున్న ప్రభుత్వం ఆ యొక్క భారాన్ని పురుష ప్రయాణికులపై వేస్తూ వారిని మరింత ఆర్థిక ఇబ్బందుల గురిచేస్తూ వారి యొక్క ఆత్మాభిమానాన్ని గౌరవాన్ని ప్రభుత్వం అబాసూ పాలు చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రభుత్వ మాత్రం పండుగల పేరుతో దోపిడీ చేస్తూ వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ ఖాతాల్లోకి జమ చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం మాత్రం పండుగల పేరు మీద వారాన్ని మోపడం కాదు ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. దూర ప్రాంత ప్రయాణికులు మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ప్రజలపై వేస్తున్న అదనపు వారాన్ని ప్రభుత్వమే భరించాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అంతటి కాశన్న, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కేతేపల్లి సత్యనారాయణ, శివ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

తీరొక్క పూలతో గౌరమ్మకు మహిళల ప్రత్యేక పూజలు

బతుకమ్మ పాటలతో మార్మోగిన పల్లెలు



మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 18

సైదాపూర్ మండల కేంద్రంమలోని వెన్కేపల్లి, జాగిరిపల్లి, గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి, ఆపై పసుపు గౌరమ్మను ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు యూవీ చేశారు. అనంతరం మహిళలు, యువతులు నూతన వస్త్రాలు ధరించి, బతుకమ్మలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా గ్రామ చెరువుల వద్దకు చేరుకున్నారు.?చెరువు కట్టల వద్ద బతుకమ్మలను మధ్యలో ఉంచి, వాటి చుట్టూ తిరుగుతూ సంప్రదాయ పాటలతో కోలాహలంగా ఆడిపాడారు. అనంతరం ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకొని బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, రైతులు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా మహిళలు గౌరమ్మ తల్లిని వేడుకున్నారు. సైదాపూర్ సర్పంచి మునిగంటి సంతోష్- స్వప్న ఉప సర్పంచ్ గోపగాని నవీన్ కుమార్, వార్డ్ నంబర్లు, వెన్కేపల్లి సర్పంచ్ మునిపాల సునీత - రవి, ఉప సర్పంచ్ కాగితపు వినయ్ కుమార్, వార్డ్ నెంబర్లు, జాగిరిపల్లి సర్పంచ్ తొంట రజనీకాంత్, ఉప సర్పంచ్ ఎండి చాంద్ బి,షబ్బీర్ వార్డ్ నంబర్లు విద్యుత్ శాఖ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, లైన్ ఇన్స్పెక్టర్ మొగిలి, అసిస్టెంట్ లైన్ మెన్ అదిబాబు,అసిస్టెంట్ లైన్, మెన్ రాజు కొంరెల్లి, తదితరులు పాల్గొన్నారు.

పూల పండుగకు పోటెత్తిన మహిళా లోకం

కోదాడలో కన్నుల పండువగా సద్దుల బతుకమ్మ సంబరాలు

ఆటపాటలతో హోరెత్తిన బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు

దుమ్ము లేపిన బతుకమ్మ ఆట... పాట




కోదాడ, అక్టోబర్ 18 (మీడియా టుడే)-:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు కోదాడ పట్టణంలో అంబరాన్నంటాయి. కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా సాగాయి. తీరొక్క రంగుల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన బతుకమ్మలను చేతబూని వందలాది మంది మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, లయబద్ధమైన అడుగులతో ఆటపాటలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. మహిళల కోలాహలం, బతుకమ్మ పాటల సందడి, రంగురంగుల పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, వైస్ చైర్పర్సన్ మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి ఆరాధనకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకృతిలో లభించే వివిధ రకాల పూలను పూజిస్తూ, గౌరమ్మను కొలుస్తూ మహిళలు సామూహికంగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో విడదీయలేని అనుబంధాన్ని కలిగి ఉందన్నారు. సద్దుల బతుకమ్మ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో బతుకమ్మను కొలిచి, చివరి రోజున సద్దుల బతుకమ్మతో వేడుకలను ఘనం గా ముగించడం తెలంగాణ సంస్కృతిలో విశిష్టమైన సంప్రదాయమని వివరించారు. మహిళలు ఐకమత్యంతో, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవడం సమాజంలో సాంస్కృతిక ఐక్యతను, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.బతుకమ్మ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిం చారు. వందలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేయగా, అందంగా అలంకరించిన బతుకమ్మలకు బహుమతులు అందజేసి నిర్వాహకులు మహిళలను ప్రోత్సహించారు. పూల పండుగ వైభవాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు పట్టణ ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని నింపాయి. మరోవైపు వేడుకల సందర్భంగా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో వేడుకలు ప్రశాంత వాతావరణంలో సాగాయి. మున్సిపల్ పాలకవర్గం సమన్వయంతో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు కోదాడలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పాయి.

ఆసిఫాబాద్ జిల్లా నూతన స్వేరో కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షుడుగా కుమ్మరి శ్రీనివాస్..



కాగజ్ నగర్, మీడియా టుడే (అక్టోబర్ 18)

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్వేరో నూతన జిల్లా కమిటీని ఆదివారం రోజున కాగజ్‌నగర్‌లోని ప్రాణహిత నిలయం వేదికగా రాష్ట్ర కమిటీ అధ్యక్షతన కొదపక రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్వేరో సంఘానికి నూతన కమిటీని ప్రకటించారు. స్వేరో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం, విద్య, సామాజిక చైతన్యం, సమానత్వం, యువత అభ్యున్నతి వంటి లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, జిల్లావ్యాప్తంగా స్వేరో కార్యకలాపాలను విస్తరించడం నూతన కమిటీ ప్రధాన లక్ష్యాలుగా నిర్ణయించారు.నూతన జిల్లా కమిటీ వివరాలు గౌరవ అధ్యక్షులు: డోంగ్రే సురేష్ జిల్లా అధ్యక్షులుగా కుమ్మరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కృష్ణపల్లి సురేష్, దుర్గం రవి,జనరల్ సెక్రటరీగా గోలేటి నాగేష్ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా గొల్లపల్లి ఆనంద్, కుమ్రం మహేష్ ,కోశాధికారిగా లింగాల గణేష్ అధికార ప్రతినిధులుగా మహేందర్, రాజు,జాయింట్ సెక్రటరీలుగా డి. మహేష్‌హరీష్, కార్యవర్గ సభ్యులు గా ఓ. ప్రేమానందం సోషల్ మీడియా ఇన్‌చార్జి గాదుర్గం సాయి కృష్ణ సభ్యులు కౌషల్ శంకర్, నూతన కమిటీ లక్ష్యాలు ఈ సందర్భంగా స్వేరో ఉద్యమ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో విద్యా చైతన్యాన్ని పెంపొందించడం, యువతలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడం, సామాజిక అసమానతలపై అవగాహన కల్పించడం, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. నూతన కమిటీ సభ్యులం దరూ సమన్వయంతో పనిచేస్తూ, స్వేరో ఉద్యమాన్ని జిల్లాలో మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు.

విద్యుత్ స్తంభాల ఎర్పాటు

మీడియా టుడే కథనానికి స్పందన



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 18:

రాయికల్ మండలం అల్లీపూర్ నుంచి శ్రీరాంసాగర్ వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 30న మీడియా టుడేలో ప్రచురితమైన "చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు... ప్రమాదాలకు ఆస్కారం" అనే వార్త కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ నవీన్...అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగల సమస్యను గుర్తించి విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. దీంతో అటుగా వెళ్లే రైతులు, వాహనదారులకు ప్రమాదం తప్పే అవకాశం ఏర్పడింది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా కథనానికి స్పందించి చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 18:
రాయికల్ మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన మ్యాకల గంగమల్లు ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేష్, ఏఎంసీ చైర్మన్ రవీందర్ రావు, నాయకులు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ల తీరు మారేదెప్పుడు

మన దేశంలో గవర్నర్ వ్యవస్థ ఎప్పుడూ వివాదమే. రాష్ట్రాల వ్యవహారాల్లో వేలు పెట్టడం..విపక్ష పార్టీలు అధికారంలో ఉంటే ఇబ్బంది పెట్టడం చూస్తూనే ఉన్నాం. ఇందుకు బిజెపియేతర పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న వివాదాస్పద వ్యవహారాల్లే నిదర్శనం. ఇలా వ్యవహరించడం కొత్తేమీ కాదు. ఏదో ఒక రాష్ట్రం లో గవర్నర్లు తరచూ వివాదాల్లో చిక్కుకోవటం లేదా వివాదాలకు కేంద్ర బిందువులుగా మారడం చూస్తూనే ఉన్నాం. కేరళ,బెంగాల్, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో ఇలాగే జరుగుతోంది. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో రాజకీయంగా విభేదిస్తున్న కేరళ, తమిళనాడు, తెలంగాణ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో గవర్నర్లకు ప్రభుత్వాలకు మధ్య సత్సంబంధాలు లేవన్న విషయం తెలిసిందే. తమిళనాడులో అనేక విషయాల్లో అక్కడి గవర్నర్ ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూనే ఉన్నారు. గతంలో గవర్నర్లుగా ఉన్నవారు ప్రజాస్వామ్య రాజకీయాల్లో అనుభవం ఉన్నవారు ఉండేవారు. వారికి రాజ్యాంగం గురించి అవగాహన ఉండడం లేదా న్యాయ సలహాలు తీసుకుని హుందాగా నడచుకొనేవారు. ఎవరి పరిమితికి లోబడి వారు నడుచుకొనేవారు. అప్పుడు రాజకీయంగా పెద్దగా ఏ సమస్యా రాలేదు. అయితే 1980 తర్వాత గవర్నర్ల నియామకం విచక్షణారహితమై పూర్తిగా రాజకీయ రంగు పులుముకున్నది. అందుకు తగినట్టే ఉన్నది గవర్నర్ల నడవడిక కూడా మారింది. ఇది రామ్‌లాల్ విషయంలో పరాకాష్ఠకు చేరింది. అప్పట్లో ఉమ్మడి ఎపికి సిఎంగా ఉన్న ఎన్టీరామారావును పదవీచ్యుతుడిని చేయడంతో రాష్ట్రప్రభుత్వాలను కూలదోసే ప్రక్రియ పరాకాష్టకు చేరింది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వాలను ఏదో కారణంతో కూలదోయడం అలవాటుగా ఉండేది. ఇక తెలంగాణ విషయానికి వస్తే..తమిళసై గవర్నర్‌గా వచ్చిన నాటి నుంచి అన్నీ వివాదాలే. సహజంగానే ఆమె తమిళనాడు బిజెపికి చెందిన పార్టీ నాయకురాలు. అందుకే కావచ్చు ఏదో ఒక విషయంలో గిల్లికజ్జాలు పెడుతూనే ఉన్నారు. తాజాగా మండలి భ్యుల నియామక విషయంలో గవర్నర్ చర్య వివాదాస్పదమైంది. కేబినేట్ నిర్ణయాన్ని కూడా తోసిపుచ్చిన తీరు దారుణం. ఇదొక్కటే కాదు గతకొంతకాలంగా అనేక బిల్లుల వ్యవహారంలో కూడా గవర్నర్ ఘర్షణ వైఖరినే అవలంబిస్తూ వచ్చారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపటంలో కానీ, రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరంగా గవర్నర్ ఆమోదం కోసం పంపే సాధారణ ప్రతిపాదనలను ఆమోదించటంలో తమిళసై పక్కన పెడుతూ వచ్చారు. ఇలా రాజ్‌భవన్ నుంచి అనేక అవరోధాలు ఎదురుకావడం తెలంగాణలో సాధారణం అయ్యాయి. గతంలో నరసింహన్ గవర్నర్‌గా ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మంచి సయోధ్య ఉండేది.బిజెపి పార్టీ తరపున క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న తమిళ సైని తెలంగాణ గవర్నర్‌గా నియచించారు. దీంతో ఆమె వ్యవహారాలన్నీ రాజకీయంగానే ఉంటూ వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటా కింద కౌన్సిల్ సభ్యులుగా నియామకానికి ఇద్దరి పేర్లను సిఫారసు చేస్తే గవర్నర్ ఆ పేర్లను తిరస్కరించడం అన్నద ఇ ఈ వ్యవహారంలో పరాకాష్టగా చెప్పుకోవాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమంటే గవర్నర్ లేవదీసిన అభ్యంతరాలు రాజ్యాంగపరమైనవి కాకుండా రాజకీయ అభ్యంతరాలుగా కనిపిస్తున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 71(5) ప్రకారం గవర్నర్ కౌన్సిల్‌కు నియమించే వారు సాహిత్యం, సైన్స్, కళలు, సహకార రంగం, సంఘసేవలో ప్రవీణులై ఉండాలి. ఈ నిబంధన ప్రకారం ప్రభుత్వం రెండు పేర్లను సామాజిక సేవ చేసినవారుగా గుర్తించి గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ వారిద్దరినీ రాజకీయ నేపథ్యం ఉన్నవారిగా గుర్తించి తిరస్కరించారు. రాజకీయాలతో సంబంధం లేని వారిని మాత్రమే పరిశీలించాలని కూడా ఆదేశించారు. రాజకీయంలో ఉన్నవారు సంఘసేవ చేయడం లేదా? తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన వారిని కానీ, ఉద్యమానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సహకరించిన వారిది సంఘసేవ కాదా అధికార బిఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. గవర్నర్ అసలు రాజకీయం చేస్తున్నారని మంత్రులు ఇప్పటికే విరుచుకుపడ్డారు. రాజ్యసభకు కూడా రాజకీయ నేపథ్యం ఉన్నవారిని ఎప్పటి నుంచో నియమిస్తున్నారు. ప్రస్తుతం రాజ్య భలో నామినేటెడ్ కేటగిరీలో 10 మంది ఉన్నా రు. అందులో అయిదుగురు బీజేపీకి చెందినవారే. దీనికి రాష్ట్రపతిని నిలదీయాలా లేక సిఫారసు చేసిన మోదీ ప్రభుత్వాన్ని నిలదీయాలా అన్న ప్రశ్నలు వచ్చాయి. నిజానికి అసహజ పరిస్థితులు ఎదురైతే తప్ప రాజ్యాంగబద్ధ ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టించటం సరికాదు. గవర్నర్ చర్య రాజ్యాంగస్ఫూర్తికి భిన్నంగా ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు. రాజ్యాంగాన్ని రక్షిస్తానని ప్రమాణం చేసినవారే దాని ఉల్లంఘిస్తే, ప్రజాస్వామ్య పక్రియకు అర్థమేమిటని తమిళనాడు సిఎం స్టాలిన్ గట్టిగానే నిలదీసారు. తమ రాష్ట్రానికి ఈ గవర్నర్ రవి వద్దంటూ పోరాడారు. ప్రస్తుత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న కాలంలో ఇలాంటి గిల్లి కజ్జాలే సాగాయి. మన రాజ్యాంగం గవర్నర్‌కు కొన్ని సందర్భాల్లో విచక్షణాధికారాలు కట్టబెట్టింది. అయితే ఆ గవర్నర్ కూడ ఆ రాజ్యాంగానికి లోబడే పనిచేయాలి. మొత్తంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలన్న డిమాండ్ ఇప్పుడు సర్వత్రా వస్తోంది. నిజానికి దీనివల్ల దేశానికి పెద్దగా ఉపయోగమేమీ లేదు. ఇటీవలి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎన్నో అంశాలను చర్చిస్తారని అనుకున్నారు. ఇలా గవర్నర్ వ్యవస్థ ఎత్తివేత గురించి చర్చించి వుంటే మోడీకి అన్ని పార్టీలు మద్దతు పలికేవి.

తెప్పోత్సవం..మహా చండీ హోమం..అన్నప్రసాద వితరణ







రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 18:
రాయికల్ పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఎనిమిదవ రోజైన ఆదివారం మండపాలలో దుర్గమ్మ పలు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణంలోని శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టణంలోని పెద్ద చెరువులో తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకరణలో దర్శనం ఇవ్వగా... మహా చండీ హోమం నిర్వహించారు. మైతాపూర్ గన్నే గుట్టపై అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో... పట్టణంలోని అశోక్ నగర్ లో శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ.... రామాజీపేట శ్రీ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి మండపంలో పండితులు చెరుకు రాజేశ్వర శర్మ, మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర కళ్యాణ మహోత్సవం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. రామాజీపేట శ్రీ నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు కార్యక్రమం నిర్వహించగా...మహిళలు బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, దీక్ష పరులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లేట్లు అందజేత
మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన చింతలూరి సోను కమలాకర్, ఆకుల వనిత సత్యం దంపతులు శ్రీ దుర్గాదేవి సేవా సమితికి 200 స్టీల్ ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో బాగంగా స్టీల్ ప్లేట్లు అందజేసినట్లు తెలిపారు. దాతలను సేవాసమితి సభ్యులుఅమ్మవారి సన్నిధిలో ఘనంగా సత్కరించారు. శ్రీ దుర్గాదేవి సేవాసమితి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం అంబేడ్కర్ జపం !



దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేద్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు.ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించకుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే. వారు ఏనాడు దళితులను ఉన్నతికి తీసకుని వచ్చేందుకు ప్రయత్నించడం లేదు. రాష్ట్రపతిని చేయడం దళిత ఉద్ధరణ అనుకుంటారు. పాలనా పగ్గాలు వారి చేతుల్లో లేకుండా ఉత్సవ విగ్రహాలుగానే వారిని చూస్తున్నారు. దేశంలో పరిస్థితులు చూస్తుంటే అంబేడ్కర్, పూలేలు ఎదుర్కొన్న వర్ణవివక్ష, కులవివక్ష జాడ్యాలు ఇంకా సమిసి పోయాయని చెప్పగలమా ? అంటే చెప్పలేం. ఇంతగా విద్య అందుబాటులోకి వచ్చినా ఇంకా వారు అణగారిన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. ఒకటి రెండు పదవులు వారి మోహన పడేసి దళితజన ఉద్ధరణ జరిగిందన్న ప్రచారం చేసుకుంటే మనల్ని మనం మోసం చేసుకోవడమే అవుతుంది. దళితబందు, పెన్షన్లు వంటివి ఇచ్చి ఆహా..ఓహో అంటూ కాలం గడుపుతున్నారు. దళిత ఉద్ధరణ గురించి గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ జగ్జీవన్ రామ్‌కు ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చినా అడ్డుకున్న చరిత్రను మరచిపోలేం.. అందుకే దళితనేతను పాలనకు దగ్గరగా చేసిన చరిత్రను చూడడం లేదు. దళితులను సిఎం చేస్తానన్న కెసిఆర్ సైతం వారిని ఓటుబ్యాంక్ కోసం మభ్యపెట్టారు. తొలి దళిత ముఖ్యమంత్రి అంటూ ఊదరగొట్టి తెలంగాణ సమాజాన్ని మోసం చేసి, పదేళ్ల పాటు ఆయనే సిఎంగా కొనసాగారు. దళితబంధు పేరుతో అక్రమాలకు తెరతీసారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహాను భావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమనాతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. రాజకీయ నాయకులు ఎలాగూ మంచి చేయరు. కనీసం ప్రజలుగా మనమంతా ఆ మహనీయుడికి నివాళి అర్పించేందుకు ఆయన చూపిన మార్గంలో నడిచే ప్రయత్నం చేయాలి.అంటరాని కులాలు ఆర్థికంగా బలపడనిదే, రాజకీయాధికారం పొందనిదే వారి సమస్యకు సమగ్రమైన పరిష్కారం దొరకదని అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు. వారికి రాజ్యాధికారం వస్తే తప్ప ఈ అంటరానితనం, చిన్నచూపు చూడడం వేరుగా చూడడం వంటి సమస్యలు సమిసిపోతాయని భావించాడు. భారత జాతీయ కాంగ్రెస్ నడిపే జాతీయోద్యమంలో అంటరానితన నిర్మూలన కోసం గాంధీ కృషి చేస్తూ ఉంటే ఆ కృషికి కాంగ్రెస్ సభ్యులనుండి పూర్తిస్థాయిలో మద్దతు లభించనేలేదు. గాంధీజి వర్ణ వ్యవస్థను భారత సమాజం ప్రత్యేక లక్షణమని, ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల ఎటువంటి పోటీలేని ఆర్థిక వ్యవస్థ భారత సమాజంలో ఉన్నదని సమర్థించాడు. ఆనాడే అంబేడ్కర్‌ను ప్రధాని చేయాలన్న ఆలోచనకూడా గాంధీజీకి రాలేదు. ఇప్పటికైనా దళితులు ఐక్యత ప్రదర్శించాలి. అంబేడ్కర్ పేరుతో చేసే రాజకీయాలను దునుమాడాలి. ఎన్నికల్లో ఐక్యత చాటాలి. తమను రాజకీయంగా వాడుకుంటున్న నేతల నిజస్వారూపాలను గుర్తించాలి. అప్పుడే అంబేడ్కర్ మహాశయుడి ఆశయాలను సాధించగలం.

ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

- ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం
- మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం

న్యూఢిల్లీ: వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ధి చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జిఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జిఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతు న్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతు న్నారు. కాంగ్రెస్ కూడా ఇలాంటి సమస్యలపై ఫోకస్ చేయడం లేదు. వారు కూడా ఓట్ల కోసం నగదు బదిలీ పథకాలనే నమ్ముకున్నారు. మహిళలకు ఏటా లక్ష వరకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడు తున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసాగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే గత పదదేళ్ల కాలం గడిపారు.